teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 254 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 18 జనవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## జనవరి 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

మొదటి రోజు సభలనుద్దేశించి ప్రసంగించనున్న రాష్ట్రపతి



02



02

## రాష్ట్రపతి ముర్ము చేతులమీదుగా జాతీయ క్రీడా అవార్డులు ప్రదానం

32 మంది క్రీడాకారులకు అర్జున అవార్డులు

02

## గ్రూప్-2 పరీక్ష కీ విడుదల

అభ్యర్థులకు బిగ్ అలర్ట్

జనవరి 18 నుంచి 22 వరకు అభ్యంతరాలకు అవకాశం



02

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు





# అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై మంత్రి పొంగులేటి సమీక్షా

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై అధికారులతో సచివాలయం వేదికగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూడాలని చెప్పారు.

# పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు

అర్హత ఉండి రాని వారికి కొత్త రేషన్ కార్డులు ఇస్తాం

ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం

కార్డులు లేనివారు అధికారి, ప్రజా ప్రతినిధులకు పత్రాలు ఇవ్వచ్చు



జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టం చేశారు.

కరీంనగర్, జనవరి 17 (తీన్మార్ న్యూస్): అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి జనవరి 26 నుండి కొత్త కార్డులు ప్రభుత్వం ఇస్తుందని, ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే

మిగతా 2 లో

# కలెక్టర్ ఇలా త్రిపాఠి సంచలన నిర్ణయం

100 మంది జీపీ కార్యదర్శుల సర్వీస్ బ్రేక్‌కు ఆదేశాలు

నెలల తరబడి గైర్హాజరు కావడంతో క్రమశిక్షణ చర్యలు

జీతాలు తీసుకున్నట్లు కలెక్టర్ విచారణలో బట్టబయలు

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంచలన నిర్ణయం తీసుకున్నారు. 100 మంది పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ బ్రేక్‌కు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. నెలల తరబడి విధులకు గైర్హాజరు కావడంతో క్రమశిక్షణ చర్యల్లో భాగంగా కలెక్టర్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు.



నల్లగొండ జిల్లా, జనవరి 17 (తీన్మార్ న్యూస్): 100 మంది పంచాయతీ కార్యదర్శులు ఆరు నెలల పాటు చెప్పాపెట్టకుండా విధులకు గైర్హాజరు అవడంపై వివరణ ఇవ్వాలంటూ జిల్లా కలెక్టర్ నోటీసులు ఇచ్చారు. కొంతమంది పంచాయతీ కార్యదర్శులు అనారోగ్యం

మిగతా 2 లో



# రాష్ట్రంలో ఆలీబాబా అర డజన్ దొంగల గ్యాంగ్..!

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు

కాంగ్రెస్ నాయకులపై సంచలన ఆరోపణలు

హైదరాబాద్, జనవరి 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఆలీబాబా అర డజన్ దొంగల గ్యాంగ్ తిరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులపై సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ఆయన రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన దోపీడీ ముఠా రాష్ట్రంలో తిరుగుతుందని, రేవంత్ సోదరులతో

మిగతా 2 లో

# కృష్ణా జలాల విషయంలో ఇరు రాష్ట్రాల వాదనలు వింటాం

బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఆదేశాల పట్ల హరీశ్ రావు హర్షం



తెలంగాణ బ్యూరో, జనవరి 17 (తీన్మార్ న్యూస్): కృష్ణా జలాల కేటాయింపు విషయంలో ఇరు రాష్ట్రాల వాదనలు వింటామని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర ఆదేశాల పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదేళ్ల పాటు కేసీఆర్ చేసిన పోరాటానికి వచ్చిన ఫలితమే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్

మిగతా 2 లో



# ఎంపీ రఘునందన్‌రావు అరెస్ట్

వెలిమల తండాలో అదుపులోకి తీసుకున్న పోలీసులు

అరెస్టు చేసే సమయంలో గిరిజనులు అడ్డుకునే యత్నం

పోలీసులకు, గిరిజనులకు మధ్య స్వల్ప వాగ్వాదం

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ కీలక నేత, మెదక్ ఎంపీ రఘునందన్‌రావును పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం సాయంత్రం వెలిమల తండాలో అదుపులోకి తీసుకున్నారు. అటునుంచి నేరుగా రఘునందన్‌రావును పటాన్‌చెరు పీఎస్‌కు తరలించారు.

తెలంగాణ బ్యూరో, జనవరి 17 (తీన్మార్ న్యూస్):ఉదయం నుంచి గిరిజనులకు మద్దతుగా రఘునందన్‌రావు ఆందోళన నిర్వహించారు. రఘునందన్ రావును అరెస్టు చేసే సమయంలో గిరిజనులు అడ్డుకునే ప్రయత్నం

మిగతా 2 లో

# ప్రభుత్వాన్ని గ్రామసభల్లో ఎండగట్టాలని పిలుపు

అర్హులైన పేదలకు రైతులకు న్యాయం జరిగేలా చూడాలి

బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి హరీష్ రావు సూచనలు

ప్రభుత్వం మోసం చేస్తున్నదని హరీష్ రావు ఆరోపణలు



సిద్దిపేట, జనవరి 17 (తీన్మార్ న్యూస్): ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇండ్ల విషయంలో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ విషయాలపై ప్రభుత్వాన్ని గ్రామసభల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులతో శుక్రవారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో హరీశ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఆరు గ్యారంటీలను అటకెక్కించిందని అన్నారు. గ్రామాల్లో

మిగతా 2 లో

# పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పనిచేయాలి

లేనట్లయితే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదు

హెచ్చరించిన రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)



హైదరాబాద్, జనవరి 17 (తీన్మార్ న్యూస్): ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు పనిచేయాలన్నారు మంత్రి సీతక్క. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పేదలకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని ఆదేశించారు. వెనుకబడిన జిల్లాలో పనిచేసేందుకు అధికారులు మనస్ఫూర్తిగా ఉండాలని

మిగతా 2 లో


# అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు

హైదరాబాద్, జనవరి 17 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై అధికారులతో సచివాలయం వేదికగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూడాలని చెప్పారు. గ్రామసభల్లో పారదర్శకంగా ఇళ్ల లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని సూచించారు. త్వరలోనే సర్వేయర్లు, గ్రామాధికారుల నియామకం ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ అని కీలక ప్రకటన చేశారు. స్థలం ఉన్నవారికి తొలి విడతలో ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. రెండో విడతలో ఇంటి స్థలంలో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల్లో ఇందిరమ్మ ఇళ్లు అత్యంత కీలకమైనది. ఈనెల 26 నుంచి ఈ పథకం ప్రారంభం కానుంది. ఇటీవలే ఖమ్మం జిల్లా కూసుమంచిలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణాలను చేపట్టింది. తొలి విడతలో 20 లక్షల ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది.





## కృష్ణా జలాల విషయంలో ఇరు రాష్ట్రాల వాదనలు వింటాం



మొదటి పేజీ తరువాయి

తాజా ఉత్తర్వులని పేర్కొన్నారు. ఇది కేసీఆర్ ప్రభుత్వం పట్టుబట్టి సాధించిన విజయం అని హర్షం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల కేటాయింపులు రాష్ట్రాల వారీగా ఉండాలి తప్ప ప్రాజెక్టుల వారీగా ఉండకూడదని మొదటి నుంచి కేసీఆర్ చేసిన వాదనతో ట్రిబ్యునల్ ఏకీభవించడం వల్ల నదీ జలాల కేటాయింపుల్లో తెలంగాణకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ కొట్లాడి సాధించిన విజయాన్ని సైతం తమ ఘనతగా చెప్పుకోవడం కాంగ్రెస్ పార్టీ భావదారిద్ర్యానికి నిదర్శనం అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఏపీ పునర్విభజన చట్టం, సెక్షన్ 89ని నాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీనే తెచ్చిందన్నారు. కృష్ణా నీటి వాటా విషయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు తీరని అన్యాయం చేస్తే, దాన్ని సరిదిద్దడానికి పదేళ్ల కాలం పట్టిందన్నారు.

ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరిస్తాం

నీటి వాటాల్లో తెలంగాణ హక్కులు సాధించేందుకు ఆనాడు కేసీఆర్ సీఎం హోదాలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు హాజరై వాదనలు వినిపించారని, దీంతో తెలంగాణకు న్యాయం దక్కే అవకాశాలు మెరుగు పడ్డాయని గుర్తు చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయమైన వాటా కోసం 2015లోనే నాటి కేసీఆర్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లిందన్నారు. కేసీఆర్ ఒత్తిడికి తలొగ్గిన కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం వేసిన కేసును విరమించుకునే షరతుపై ట్రిబ్యునల్ కి రిఫర్ చేయడానికి అంగీకరించిందన్నారు. తెలంగాణ దశాబ్దాలుగా కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాను కోల్పోయిందన్నారు. కనుక సెక్షన్ 3 కింద విచారణ త్వరితగతిలో పూర్తి చేసి న్యాయమైన వాటా వచ్చే విధంగా చేయాలని ట్రిబ్యునల్ ను బీఆర్ఎస్ పక్షాన విజ్ఞప్తి చేశారు. సెక్షన్ 3 ప్రకారం కృష్ణా నదీ జలాల కేటాయింపులపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు పటిష్టమైన వాదనలు వినిపించేలా నిష్ణాతులైన న్యాయవాదులను ఎంపిక చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. నదీ జలాల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, నీటి వాటా కోసం రాజీలేని పోరాటం చేయడానికి బీఆర్ఎస్ సిద్ధమని ప్రకటించారు.

## ఎంపీ రఘునందన్‌రావు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి



చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, గిరిజనులకు మధ్య స్వల్పంగా తోపులాట, వాగ్వాదం జరిగింది. కాగా, వెలిమల భూ వివాదం గత పది రోజులుగా కొనసాగుతున్నది. తమకు న్యాయం చేయాలంటూ గిరిజనులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఇవాళ గిరిజనుల ఆందోళనకు మద్దతుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు రంగంలోకి దిగారు. గిరిజనులకు బీజేపీ అండగా నిలుస్తుందని గురువారం పార్టీ కార్యాలయంలో ప్రకటించిన రఘునందన్ రావు.. శుక్రవారం ఉదయం పార్టీ శ్రేణులతో కలిసి వెలిమల తండాకు చేరుకున్నారు. గిరిజనులతో కలిసి ర్యాలీగా వెలిమల తండా నుంచి సదరు భూముల వద్దకు చేరుకుని గిరిజనులతో కలిసి ఆందోళన నిర్వహించారు.

## జనవరి 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

న్యూ ఢిల్లీ, జనవరి 17 (తీన్మార్ న్యూస్): జనవరి 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. ఇక 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ను ప్రవేశపెట్టనుంది. బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 13 వరకు సాగుతాయి. మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నారు. కేంద్ర బడ్జెట్ కోసం కార్మికుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈసారి బడ్జెట్లో ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని పెంచే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. పెట్రోల్, డీజిల్ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే అవకాశాలున్నట్లు సమాచారం. గృహ రుణ వడ్డీ మినహాయింపులు కూడా పెరగనున్నట్లు తెలుస్తోంది. అలాగే పౌరులకు సాధికారత కల్పించడం, పన్నులు సరళీకృతం చేయడం వంటి ప్రధాన సంస్కరణలు, ప్రోత్సహకాలను మోదీ ప్రభుత్వం తీసుకురానుందనే ప్రచారం నడుస్తోంది. ఈ బడ్జెట్లో మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ స్కీమ్ పొడిగింపును ప్రకటించే ఛాన్స్ ఉంది. ఈ పథకం 2025 మార్చిలో ముగియనుంది. ఈ స్కీమ్ కాలపరిమితి పొడిగించకపోతే కొత్త పథకాన్ని కూడా ప్రకటించవచ్చు. అలాగే మహిళలకు ఆదాయపు పన్ను రాయితీని ఇవ్వడం, పన్ను భారం తగ్గించడం లాంటివి బడ్జెట్లో ప్రకటించే అవకాశం ఉందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు.

## కలెక్టర్ ఇలా త్రిపాఠి సంచలన నిర్ణయం

మొదటి పేజీ తరువాయి



పేరుతో విధులకు గైర్హాజరు అయి కూడా జీతాలు తీసుకున్నట్లు కలెక్టర్ విచారణలో బట్టబయలైంది. ఈ పంచాయతీ కార్యదర్శుల్లో కొందరు వాళ్ల పోస్టింగ్ కోసం జిల్లా పాలనాధికారి మీద ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నం చేసినట్లు కలెక్టర్ దృష్టికి వచ్చింది. టీఎన్జీవో సంఘం డీపీఓ ఆఫీస్‌ను గుప్పిట్లో పెట్టుకుని పైరవీలు చేస్తున్నట్లు ఆరోపణలొచ్చాయి. పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగం చేయడం మానేసి.. రాజకీయాలు ఎక్కువ చేస్తున్నారని కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి పన్నులు వసూలు చేసి చలాన్ కట్టకుండా కార్యదర్శులు సొంతానికి వాడుకున్నారని జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదులు అందాయి. డబుల్ రసీదు పుస్తకాలు మెయింటెనెన్స్ గురించి అడిగే వారు ఎవరూ లేకపోవడంతో ఆన్‌లైన్లో తక్కువ చూపించి ఆఫ్‌లైన్‌లో ఎక్కువ వసూలు చేసి అధికారులను తప్పుదోవ పట్టించారనే ఆరోపణలపై విచారణ కొనసాగుతోంది. కలెక్టర్ అనుమతి లేకుండా పంచాయతీ కార్యదర్శులు ఒక్కొక్క గ్రామ పంచాయతీలో 10 లక్షల నుంచి 15 లక్షల వరకు ఎంబీ (మెజర్ మెంట్ బుక్) రికార్డ్ చేశారని ఆరోపణలున్నాయని, ఇలా చేయడం చట్ట విరుద్ధమని కలెక్టర్ మండిపడ్డారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్న నల్గొండ జిల్లాలోని కొందరు అధికారుల భరతం పట్టి, అధికార యంత్రాంగాన్ని గాడిన పెట్టేందుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేస్తున్న ప్రయత్నంపై హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

## రాష్ట్రంలో ఆలీబాబా అర డజన్ దొంగల గ్యాంగ్..!

మొదటి పేజీ తరువాయి


పాటు 6 గురు టీం ను కంపెనీల వసూలు కోసం రేవంత్ రెడ్డి తిప్పుతున్నాడని ఆరోపించారు. ఈ ముఠా కంపెనీలను బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలుకు తెగబడుతున్నదని, వీరు కబ్జాలతో పాటు, భూ దందాలను చేస్తున్నారని హాట్ కామెంట్స్ చేశారు. అలాగే వీరి వసూళ్లను, బ్లాక్మెయిల్ ని, భూ దందాలను పక్కదారి పట్టించడం కోసమే అనేక అంశాలను కాంగ్రెస్ అనవసరంగా తెరమీదకి తీసుకువస్తుందని తెలిపారు. అంతేగాక ఆరు గ్యారెంటీలను అమలు చేసినట్టు చెప్పుకుంటున్న రేవంత్ మాటలు ఈ సంవత్సరం జోక్ అని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ గురించి రేవంత్ వ్యాఖ్యలు సరికాదని, ఇది ముమ్మాటికి అన్నివర్గాల పార్టీ అని వివరించారు. ఇక హెగ్డేవార్ ను పొగిడిన రేవంత్ రెడ్డినే అసలు సిసలు ఆర్ఎస్ఎస్ మనిషి అని, ఏబీవీపీలో పనిచేసి, ఆర్ఎస్ఎస్ ప్రింటింగ్ ప్రెస్ లో పనిచేసింది రేవంత్ రెడ్డేనని అన్నారు. ఆయన వేసుకున్న నిక్కర్ కూడా ఖాకీ నిక్కర్ అని గతంలో అసదుద్దీన్ ఒవైసీ అన్నారని కేటీఆర్ గుర్తు చేశారు.



# ప్రభుత్వాన్ని గ్రామసభల్లో ఎండగట్టాలని పిలుపు

మొదటి పేజీ తరువాయి

వీటిపై గ్రామ సభలు నిర్వహిస్తున్నారని ఈ గ్రామ సభల్లో పార్టీ శ్రేణులు పాల్గొని నిజమైన, అర్హులైన పేదలకు రైతులకు న్యాయం జరిగేలా చూడాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై నిలదీయాలని సూచించారు. ఆత్మీయ భరోసా పేరు మీద రైతులను ప్రభుత్వం మోసం చేస్తున్నదని హరీశ్‌రావు అన్నారు. ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలుచేయాలని అడగాలని సూచించారు. రాష్ట్రంలో 50 లక్షల ఈజీఎస్ కార్డులు ఉంటే కోటి రెండు లక్షల మంది ఉపాధి హామీ కూలీలుగా పనిచేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో 2 లక్షల మంది ఉపాధి హామీ కూలీలు ఉంటే ప్రభుత్వం తెచ్చిన నిబంధనలతో 75,000 మందికే వర్తిస్తుందని మిగతా లక్షా 25 వేల మంది కూలీల సంగతి ఏందని నిలదీశారు. వీరంతా కూలి పనికి వెళ్లే నిరుపేదలు అని తెలిపారు. ఎస్సీ ఎస్టీ, బీసీ రైతులు ఎక్కువగా ఉంటారని గుంట భూమి ఉన్న రైతులను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించమని ప్రభుత్వం చెప్పడం దురదృష్టకరమని అన్నారు. ఎకరంలోపు భూమి ఉన్న రైతుకు కూడా ఈ పథకం వర్తించాలని గ్రామసభలో అడగాలన్నారు. ఒక్క సెంటు భూమి ఉన్నా కూలీ కాదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో ఈ సంవత్సరం 20 రోజులు పని దినాలు ఉంటేనే కూలిగా గుర్తింపు అనే నిబంధన కూడా సరైనది కాదని అభిప్రాయపడ్డారు. అనారోగ్య సమస్యలతోనూ, ఇతర సమస్యలతోనూ 60 ఏళ్ళు నిండిన రైతుకు, పనికి వెళ్లని కూలీలను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించరు అని ప్రభుత్వం చెప్తున్నదని అన్నారు. ఈజీఎస్ పథకంలో కూలీలు 60 సంవత్సరాల వయసు దాటితే కార్డు కోల్పోతారని తెలిపారు. కాబట్టి ఈ పథకంలో ఈజీఎస్ నిబంధన విధించకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. దీనిపై గ్రామ సభల్లో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రైతు భరోసా 10 వేలను 15 వేలు చేస్తామని ఎన్నికల్లో ప్రగల్భాలు పలికి, కోతలు ఎగవేతలతో 12 వేలు ఇస్తున్నారని విమర్శించారు. ఎగ్గొట్టిన వానాకాలం 6 వేల సంగతి ఏందీ అని ప్రశ్నించారు. వానాకాలం పైసలు ఇవ్వాలని గ్రామ సభలో తీర్మానం చేపించాలని సూచించారు. రైతు భరోసాలో ఎగవేతలు చేస్తున్నారని.. న్యాయంగా ఉండే వారికి రైతు భరోసా వచ్చేలా చూడాలని పార్టీ శ్రేణులకు హరీశ్‌రావు సూచించారు. అర్హులైన రైతులందరిని గురించేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఇంటి స్థలం ఉండి కిరాయి ఉన్నవారికి, గుడిసెల్లో ఉండే వారికి, కవర్లు కప్పి ఉన్న ఇళ్లకు, అనాథలకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు, హిజ్రాలకు స్థలం ఉంటే ఇది వర్తిస్తుందని ఇలాంటి వారిని గుర్తించి అర్హులైన వారికి అందేలా చూడాలని పార్టీ శ్రేణులకు హరీశ్‌రావు సూచించారు. రేషన్ కార్డు విషయంలో ఇప్పటికీ గ్రామాల్లో, పట్టణాల్లో కుల గణన సంబంధం పెట్టారని హరీశ్‌రావు అన్నారు. మరి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి సంగతి, కేసీఆర్ ప్రభుత్వంలో ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారి సంగతి ఏంటి అని గ్రామ సభల్లో నిలదీయాలని సూచించారు. గ్రామ సభల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రజల వైపు నిలబడాలన్నారు. నిజమైన, అర్హులైన పేదలందరికి న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టాలని సూచించారు.



# పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు

మొదటి పేజీ తరువాయి



సంబంధిత అధికారికి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వచ్చని మంత్రి పొన్నం చెప్పారు. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఇందుర్తి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుంది. తెలంగాణ ప్రజలకు కొన్ని అంశాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నా. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇప్పుడు పాత 90 లక్షల రేషన్ కార్డులు చర్చ కాదు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లి అయిన వారికి, కొత్త కుటుంబాలు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి శుభవార్త చెబుతున్నా. అర్హత ఉన్న వారికి జనవరి 26 నుండి రేషన్ కార్డులు ఈ ప్రభుత్వం ఇస్తుంది. ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయి. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వచ్చు అని తెలిపారు.

## రాష్ట్రపతి ముర్ము చేతులమీదుగా జాతీయ క్రీడా అవార్డులు ప్రదానం



న్యూ ఢిల్లీ, జనవరి 17 (తీన్మార్ న్యూస్): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జాతీయ క్రీడా అవార్డులు 2024ను ప్రదానం చేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్ డి. గుకేష్, పారిస్ ఒలింపిక్స్‌లో డబుల్ పతక విజేత మను భాకర్, పురుషుల హాకీ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారిస్ పారాలింపిక్స్‌లో స్వర్ణ పతక విజేత ప్రవీణ్ కుమార్‌లను ప్రతిష్టాత్మకమైన మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుతో సత్కరించారు. గత నాలుగు సంవత్సరాలుగా క్రీడా రంగంలో ఒక క్రీడాకారుడు చేసిన అద్భుతమైన మరియు అత్యుత్తమ ప్రదర్శనకు ఈ అవార్డు ఇవ్వబడుతుంది. పారా షూటింగ్ కోచ్ సుభాష్ రాణా, షూటింగ్ కోచ్ దీపాలీ దేశ్ పాండే, హాకీ కోచ్ సందీప్ సాంగ్వాన్, బ్యాడ్మింటన్ కోచ్ ఎస్ మురళీధరన్, ఫుట్‌బాల్ కోచ్ అర్మాండో ఆగ్నెలో కొలాకోలకు ద్రోణాచార్య అవార్డును అందజేశారు. 32 మంది క్రీడాకారులకు అర్జున అవార్డు లభించింది. వారిలో అథ్లెట్లు జ్యోతి యర్రాజి మరియు అన్నూ రాణి, బాక్సర్లు నీతూ మరియు సావీటీ, చెస్ క్రీడాకారిణి వంటికా అగర్వాల్, హాకీ క్రీడాకారిణులు సలీమా టెటే, అభిషేక్, సంజయ్, జర్మన్‌ప్రీత్ సింగ్ మరియు సుఖజీత్ సింగ్ ఉన్నారు. పారా ఆర్చర్ రాకేష్ కుమార్, పారా అథ్లెట్లు ప్రీతి పాల్, జీవన్‌జీ దీప్తి, అజీత్ సింగ్, సచిన్ ఖిలారీ తదితరులు ఈ అవార్డును అందుకున్నారు. వెటరన్ అథ్లెట్ సుచా సింగ్ మరియు వెటరన్ పారా స్విమ్మర్ మురళీకాంత్ పేట్కర్‌లను అర్జున అవార్డులు (జీవితకాలం)తో సత్కరించారు. ఖేలో ఇండియా యూనివర్శిటీ గేమ్స్‌లో మొత్తం అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విశ్వవిద్యాలయంగా చండీగఢ్ విశ్వవిద్యాలయం మౌలానా అబుల్ కలాం ఆజాద్ ట్రోఫీని అందుకుంది.

## గ్రూప్-2 "పరీక్ష కీ విడుదల" అభ్యర్థులకు బిగ్ అలర్ట్

హైదరాబాద్, జనవరి 17 (తీన్మార్ న్యూస్): గ్రూప్-2 అభ్యర్థులకు బిగ్ అలర్ట్. తెలంగాణలో ఇటీవల జరిగిన గ్రూప్-2 పరీక్ష ఆన్సర్ కీ కోసం అభ్యర్థులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల (జనవరి 8) టీజీపీఎస్సీ గ్రూప్-3 ఆన్సర్ కీ ని విడుదల చేసింది. ఇకపోతే 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి డిసెంబర్ 15, 16వ తేదీల్లో టీజీపీఎస్సీ పరీక్షలు నిర్వహించింది. 2 రోజుల పాటు నాలుగు సెషన్లలో గ్రూప్-2 పరీక్షలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో 1,368 పరీక్షా కేంద్రాల్లో ఎగ్జామ్స్ జరిగాయి. గ్రూప్-2 పరీక్షకు మొత్తం 5.57 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో తాజాగా టీజీపీఎస్సీ గ్రూప్-2 ప్రిలిమినరీ కీ విడుదల పై కీలక అప్‌డేట్ వచ్చింది. గ్రూప్-2 కీ ఈరోజు విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ వెల్లడించింది. ఈ క్రమంలో జనవరి 18 నుంచి 22 వరకు అభ్యర్థుల లాగిన్‌లో ప్రాథమిక కీ, మెయిన్ ప్రశ్నా పత్రాలు అందుబాటులో ఉండనున్నాయి. ఇక జవాబు కీ లో సందేహాలకు ఈ నెల 18 నుంచి 22 వరకు కీ లో అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఆన్‌లైన్ ద్వారా తెలపాలని టీజీపీఎస్సీ వెల్లడించింది.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు

న్యూ ఢిల్లీ, జనవరి 17 (తీన్మార్ న్యూస్): ఈ ఏడాది 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు అధ్యక్షుడు సుబియాంటో జనవరి 25, 26 తేదీల్లో భారత పర్యటనకు రానున్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకారం, అక్టోబర్ 2024లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రెసిడెంట్ ప్రబోవో భారతదేశానికి వెళ్లడం ఇదే తొలిసారి. ఈ పర్యటన నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై సమగ్ర సమీక్షతో పాటు ప్రాంతీయ మరియు ప్రపంచ సమస్యలపై చర్చించేందుకు అవకాశం కల్పిస్తుంది. భారతదేశం మరియు ఇండోనేషియాలు స్నేహపూర్వక మరియు స్నేహపూర్వక సంబంధాలను పంచుకుంటాయి. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామిగా, ఇండోనేషియా భారతదేశం యొక్క యాక్ట్ ఈస్ట్ పాలసీ మరియు ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఒక ముఖ్యమైన స్తంభం.

## పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి



సూచించారు. లేనట్లయితే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు మంత్రి. అదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క, బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, నాలుగు జిల్లాల కలెక్టర్లతో పాటు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## సిఎం అభ్యర్థి లేకుండా ఢిల్లీ ఎన్నికలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా, ఏ రాజకీయ పార్టీ కూడా ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రజల ముందు ఉంచలేని పరిస్థితుల్లో జరుగుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అధికార పార్టీకి ఎదురులేని నాయకుడైనప్పటికీ చట్టపరమైన చిక్కుల కారణంగా వారు ఆయనను తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చెప్పలేకపోతున్నారు. బిజెపి, కాంగ్రెస్ రెండింటికీ దేశ రాజధానిలో తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించడానికి ప్రజాదరణ పొందిన లేదా బలమైన నాయకుడే లేరు. స్థానిక నాయకత్వం లేకపోవడంతో, వారు ఓటర్లను ఆకర్షించడానికి బయటి నుండి 'దిగుమతి చేసుకున్న' నాయకులు లేదా తమ హైకమాండ్‌లపై ఆధారపడుతున్నారు.

మాజీ ఐపిఎస్ అధికారిణి కిరణ్ బేడిని తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించడం ద్వారా బిజెపి గతంలో ఒకసారి తప్పటడుగు వేసింది. ఓటర్లను లేదా బిజెపి కేడర్‌ను కూడా ఆమె ఉత్సాహపరచడంలో విఫలమయ్యారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆమె పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఎన్నికల తర్వాత, ఆమె ప్రజాజీవితంలో ఎక్కడా కనిపించలేదు. అరవింద్ కేజ్రీవాల్ అధికార ఆప్‌కి కిరీటం లేని నాయకుడు కావడంతో సాధారణంగా అందరూ ఆ పార్టీ ముఖ్యమంత్రిగా భావిస్తున్నప్పటికీ ఆయన చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆయన అధికారిక ఫైళ్లపై సంతకం చేయలేరు లేదా సిఎం కార్యాలయంలోకి ప్రవేశింపలేరు. దానితో ఆయనను తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆప్ చెప్పలేకపోతున్నది. దానితో బిజెపి మార్గంలో ఆప్ కేజ్రీవాల్, సిఎం ఆతిశీ అనే డబుల్ ఇంజిన్ సర్కార్‌ను ప్రస్తావిస్తున్నారు. భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడానికి చాలా ముందుగానే తన అభ్యర్థులందరినీ ప్రకటించడం ద్వారా ఆప్ సౌకర్యవంతమైన స్థితిలో ఉండగా, అభ్యర్థుల ఎంపికలో బిజెపి, కాంగ్రెస్ చివరి వరకు తికమకపడుతున్నాయి. అంతర్గత కలహాలు, బలమైన అభ్యర్థులను గుర్తించడంలో అనిశ్చితి వారి ఎంపికలను కష్టతరం చేశాయి. మొదట్లో, బిజెపి మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని సిఎం అభ్యర్థి కాబోతున్నట్లు ప్రచారం జరిగింది. కానీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తల బలమైన వ్యూహాత్మక నిర్వహణతో హర్యానా, మహారాష్ట్రాలలో గొప్ప ప్రయోజనం పొందిన తర్వాత, బిజెపి ఇప్పుడు సొంతంగా సిఎం అభ్యర్థులను ప్రకటించే సాహసం చేయలేకపోతోంది. 26 ఏళ్లుగా ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్‌లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజ్రీవాల్ దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశరాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, 2047 నాటికి 'వికసిత్ భారత్'గా అభివృద్ధి చెందినా ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటుచూసినా కనిపించే వ్యర్థపదార్థాలు, ఇవికాకుండా కాలుష్యం..

ఇవన్నీ కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం ప్రారంభించిన కేజ్రీవాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేకమంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్షసాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు లేకపోయినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెనుసవాల్‌ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక, సైతం బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో 2014 నుండి వరుసగా మొత్తం 7 లోక్‌సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఆప్ మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు. 'శేష్ మహల్' గురించి కొంతమేరకు కేజ్రీవాల్‌ను ఇరకాటంలో పడవేసిన బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్‌లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాలు వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు. వారు కేజ్రీవాల్ ఉత్తరప్రదేశ్, బీహార్ ప్రజలను 'ద్వేషిస్తున్నాడని' ఆరోపించడంపై దృష్టి సారించారు. ఉత్తరప్రదేశ్, బీహార్ నుండి తీసుకువచ్చిన నమోదిత ఓటర్లలో అకస్మాత్తుగా, వివరించలేని పెరుగుదల ఉందని ఆప్ అభ్యంతరాన్ని వ్యక్తం చేయడాన్ని వారు ఈ విధంగా ఉపయోగించుకునే ప్రయత్నాలు చేశారు. ఏదో ఒక దుష్ప్రచారంతో ఆప్‌ను ఆత్మరక్షణలో పడవేసి ప్రయత్నం కాకుండా నేరుగా ఢిల్లీ ఓటర్లను ఆకట్టుకునే విధంగా బిజెపి ప్రచారం చేయలేకపోతున్నారు. చివరకు ప్రధాన మంత్రి సైతం వ్యక్తిగత విమర్శలతో కేజ్రీవాల్ ప్రభావం ప్రజలపై తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది. అంతేగాని, ఢిల్లీ రూపురేఖలను తాము ఏ విధంగా మార్చగలమో చెప్పే ప్రయత్నం చేయడం లేదు. గతంలో యుపిఎ హయాంలో ఢిల్లీకి ఇతర రాష్ట్రాల మాదిరిగా పూర్తి రాష్ట్రస్థాయి అధికారాలు ఇవ్వాలని ఆందోళనలు జరిపిన బిజెపి గత పదేళ్లుగా ఢిల్లీ ముఖ్యమంత్రి అధికారాలను గణనీయంగా తగ్గించి వేసింది. పేరుకు రాష్ట్ర ప్రభుత్వమే అయినప్పటికీ ఓ మున్సిపల్ కార్పొరేషన్ మాదిరిగా ఢిల్లీ ప్రభుత్వాన్ని కేంద్రంలోని బిజెపి మార్చివేసింది. మరోవంక జమ్మూకశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని స్వయంగా ప్రధాని మోడీ హామీ ఇచ్చి ఏళ్ళుగడుస్తున్నా ఆ దిశలో ఎటువంటి చర్యలకు పాల్పడటం లేదు. దానితో ఢిల్లీ ప్రభుత్వంలో గణనీయ మార్పులను తీసుకురాగలమనే భరోసాను ప్రజలలో బిజెపి కలిగించలేకపోతున్నది.

# మహా కుంభాభిషేక పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తాం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 17 (తీన్మార్ న్యూస్): పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో ఫిబ్రవరి 7, 8, 9వ తేదీలలో జరిగే మహా కుంభాభిషేకం, మే లో జరుగు సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తామని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మే15 నుండి 26 వరకు జరుగు సరస్వతీ పుష్కరాలు, ఫిబ్రవరి 7, 8, 9 తేదీల్లో జరిగే మహా కుంభాభి షేకం కార్యక్రమాలు నిర్వహణ,ఆలయ అభివృద్ధి పనులపై శుక్రవారం కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో దేవస్థానం, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వైద్య శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కాళేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే మహా కుంభాభిషేకానికి సుమారు 20 వేల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గోపురం పనులు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా మరుగుదొడ్లు, లైటింగ్, దుస్తులు మార్చుకొకు గదులు, స్నానాలు చేయడానికి కుళాయిలు, ఘాట్స్, రహదారుల మరమ్మతులు, వాహనాల పార్కింగ్ స్థలాల ఏర్పాట్లపై అధికారులకు చేయాల్సిన పనులపై దిశానిర్దేశం చేశారు. పెండింగ్ ఉన్న పనులను అన్నిశాఖల అధికారులతో సమన్వయంతో త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. పుష్కరాలు నిర్వహణకు అన్ని శాఖల అధికారులు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. చేపట్టాల్సిన పనులకు సంబంధించి ఇచ్చిన నివేదకలల్లో



మార్పులు, చేర్పులు ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. సరస్వతి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు ఏప్రిల్ 30వ తేది వరకు పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. అన్ని శాఖల అధికారులు ఇచ్చిన నివేదికలు ఆధారంగా తయారు చేసిన ప్రణాళికలపై ఆర్కిటెక్చర్ జి.ఎస్.వి సూర్యనారాయణ మూర్తి వివరించారు. మే15 నుండి 26 వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాలకు అన్ని ప్రణాళిక బద్దంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పుష్కరఘాట్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. గోదావరి నదిలోకి వెళ్ళడానికి అనువుగా తాత్కాలిక రోడ్డు నిర్మించాలని తెలిపారు. వీఐపీ ఘాట్ నుండి పుష్కర ఘాట్లను అనుసంధానం చేసే విధంగా తాత్కాలిక రోడ్డు నిర్మించాలని తాత్కాలిక రోడ్డు నిర్మాణానికి రైతులను సంప్రదించి పుష్కారాల వరకు రహదారి నిర్మాణానికి అవకాశం ఇచ్చే విధముగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వాహనాలలో వచ్చే అవకాశం ఉంటుందని పార్కింగ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. వీఐపీ ఘాట్ వద్ద ఉన్న రోడ్డును సైతం విస్తరణ చేయాలని రైతులతో మాట్లాడి రెండు వైపులా వాహనాలు వెళ్లేందుకు తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేపట్టాలని తెలిపారు. గోదావరి నది ప్రమాదాలు జరగకుండా ప్రమాదం హెచ్చరికల సూచిక బోర్డులతో కూడిన ఇనుప పెన్సింగ్ ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆర్ అండ్ బి నుండి గంగారం క్రాస్, కాళేశ్వరం వరకు రోడ్డును మరమ్మత్తు చేసి అందుబాటులోకి తేవాలని, ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణకు తాత్కాలికంగా పారిశుద్య ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం తాత్కాలిక బస్ స్టాండ్ ఏర్పాటు స్థలం, విఐపి ఘాట్, ప్రధాన ఘాట్ నుండి విఐపి ఘాట్ వరకు రహదారి నిర్మాణం, మెయిన్ రోడ్డు నుండి ఘాట్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణం చేపట్టే పనులను పరిశీలించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎఎస్పీ బోనాల కిషన్, డిపిఓ నారాయణ రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖల అధికారులు, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జంగాలపల్లి క్రాస్ రోడ్ ఒకటిగా చేయండి

ములుగు, జనవరి 17 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా ములుగు మండలంలోని జంగాలపల్లి క్రాస్ రోడ్డు ను మూడు ముక్కలుగా చేసి అక్కడి ప్రజలకు పరిపాలన సౌలభ్యం లేకుండా చేసి ఇబ్బంది పెడుతున్నారు గత ప్రభుత్వం ఉన్నప్పుడు బంజేరి పల్లెను గ్రామపంచాయతీ చేసే తరుణంలో క్రాస్ రోడ్డు కలుపుకొని గెజిట్లో నమోదు కాగా ఇక్కడున్న కొంతమంది రాజకీయ నాయకుల ఒత్తిడితో గత ప్రభుత్వ పాలకులు రాత్రికి రాత్రి గెజిట్లో ఉన్న క్రాస్ రోడ్ ను తొలగించి మ్యాపులో లేని కొత్త గడ్డను నమోదు చేసుకొని బంజరు పల్లెను గ్రామపంచాయతీ చేసి క్రాస్ రోడ్డుకు అన్యాయం చేయడం జరిగింది ఎందుకంటే జంగాలపల్లి క్రాస్ రోడ్ పరిధిలో అంగడి ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని జంగాలపల్లి ఇంచర్ల. బంజరు పల్లె. గ్రామాల నాయకులు. క్రాస్ రోడ్ ను ప్రత్యేక గ్రామపంచాయతీ చేస్తే వారికి వచ్చే ఆదాయానికి గండి పడుతుందని ఆలోచనలో క్రాస్ రోడ్ గ్రామపంచాయతీ కావడానికి అడ్డుపడుతున్నారు. ఈ యొక్క విషయాన్ని మంత్రి సీతక్క. దృష్టికి గ్రామ ప్రజలు తీసుకపోగా గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కాలేదని చెప్పారు కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న గ్రామపంచాయతీలలో మీకు న్యాయం చేస్తామని చెప్పారు కానీ ములుగు జిల్లాలో కొత్తగా గ్రామపంచాయతీ చేస్తున్నట్లు ప్రకటించగా అందులో ములుగు మండలంలో నాలుగు కొత్త గ్రామపంచాయతీలను ప్రకటించారు చింతకుంట చిన్న గుంటూరు పల్లె జగ్గన్నగూడెం శ్రీరాములపల్లి గ్రామపంచాయతీలుగా చేయగా.



మూడు ముక్కలుగా ఉన్న మూడు గ్రామ పంచాయతీ పాలిస్తున్న క్రాస్ రోడ్లు మాత్రం గ్రామపంచాయతీ చేయకపోవడంతో ఇక్కడున్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిని గమనించి స్థానిక మంత్రి పంచాయతీ రాజ్ శిశు సంక్షేమ గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క జంగాలపల్లి క్రాస్ రోడ్డును. గ్రామపంచాయతీ గా చేసి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సామల రమేష్ వీర గొని భాస్కర్ గుండేటి అనిల్ సిరికొండ రమేష్ నాగపురి హరి గౌడ్ గని శెట్టి రాజు దిగువ రాజమల్లు. గట్టు యాదగిరి బొమ్మగాని రాజు భూరం.చేరాలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బట్టల షాప్ ను ప్రారంభించిన రాష్ట్ర నాయకులు



### పోరిక గోవింద్ నాయక్

ములుగు, జనవరి 17 (తీన్మార్ న్యూస్): శుక్రవారం రోజున మహాలక్ష్మి బట్టల షాప్ మరియు లేడీస్ ఎంపూరియం ను రాష్ట్ర నాయకులు, జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లకావత్ నర్సింహ నాయక్, గ్రామ అధ్యక్షులు నా%శీ% పూర్ణ చందర్, మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య రేండ్ల శ్రీను,బొల్లం ప్రసాద్, బోడిగే రఘు సత్తు భద్రయ్య,కనుకుంట్ల జ్యోతి, పూసల మంజుల కొండా స్వప్న ,సత్తు వినోద, తాళ్ళ శ్రీను, మేడిపల్లి కనుకయ్య, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ వేరిఫికేషన్ పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా, జనవరి 17 (తీన్మార్ న్యూస్): రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించిన సర్వే జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి లోని ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టొప్పో, కె. వీరబ్రహ్మాచారి జిల్లా అధికారులతో కలిసి జిల్లాలో నాలుగు పథకాలపై జరుగుతున్న ఫీల్డ్ సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26నుంచి నాలుగు స్కీంలు అమలు చేయనున్న దృష్ట్యా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన, గ్రామసభల నిర్వహణ, అర్హుల జాబితా ఆమోదం లాంటి పనులు షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయాలన్నారు. ఈనెల 16 నుంచి 20 వరకు గ్రామాల్లో నంబరు వారీగా సర్వే చేసి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను గుర్తించాలని అన్నారు. సర్వే నిర్వహణలో ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసి సర్వే నిర్వహణలో అలసత్వం చేయరాదన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలు గుర్తించి, రేషన్ కార్డులు మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో పారదర్శకంగా పాటించాలని సూచించారు. ప్రత్యేక




అధికారులు సర్వే కు సంబంధించిన రిపోర్ట్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణవేణి, జడ్పీ సీఈవో పురుషోత్తం, డి.ఆర్.డి.ఏ మధుసూదన రాజు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.పి.ఓ హరిప్రసాద్, డి.ఏ.ఓ వసంత, ఏ.డి.సర్వే ల్యాండ్ అధికారి నరసింహస్వామి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్,డి.ఎస్.ఓ ప్రేమ కుమార్, డి.ఎం.కృష్ణవేణి, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్ లు, ఎం.పి.డి.ఓ.లు, ఎం.పి.ఓ.లు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు



### – ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్

ములుగు, జనవరి 17 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ క్యూ న్యూస్ కార్యాలయంలో ప్రజా గొంతుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీమ్ ములుగు జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కి శాలువా కప్పి, తీన్మార్ మల్లన్న ఫోటో చిత్రపటాన్ని ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఈ రోజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన టీమ్ సభ్యులకు, మిత్రులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ స్టేషన్ ఘనపూర్ ఇంచార్జి బాణాల రాజుకుమార్, భూతుకూరి శ్రీధర్, దురిశెట్టి విజయ్, కొమ్మ శ్రీనివాస్, మార్త శ్రీనివాస్, భూశెట్టి శ్రీకాంత్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో మానుకోట కు పిలుపునిచ్చిన చైర్మన్ జవ్వాజి శంకర్

జగిత్యాల, జనవరి 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఈ నెల 19న తలపెట్టిన ఛలో మానుకోట కార్యక్రమంను జగిత్యాల జిల్లా లోని ఉద్యమకారులు విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ కోరారు. ఆనాడు తెలంగాణ కు వ్యతిరేకంగా ఉన్న వైస్ జగన్ తలపెట్టిన ఓదార్పు యాత్ర కోసం మానుకోట కు వచ్చిన జగన్ ను తెలంగాణ వాదులు అడ్డుకునే ప్రయత్నం చేయగా కాల్పులు జరపడంతో తెలంగాణ వాదులు రాళ్ళ దాడి చేయగా ఆ సంఘటనను సమాజం దృష్టికి తెస్తూ ఆ రాళ్ళ ను ముద్దాడాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించారు. అందులో భాగంగా జగిత్యాల జిల్లా ఉద్యమ కారుల 50 తో బయలు దేరి వెళ్లడం జరుగుతుంది అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు త్వరగా నెరవేర్చాలని ఈ సందర్భంగా జవ్వాజి శంకర్ కోరడం జరిగింది.



ఈ కార్యక్రమంలో నాయకులు రాగుల రాజు, నచుపల్లి రెడ్డి,భారతపు లింగారెడ్డి, తన్నీర్ సత్యం రావు, కొండ్ర ప్రేమ్ కుమార్ అరుముల్లా ఉమేందర్, జనగాం రాజి రెడ్డి,గాజుల శ్రీనివాస్, గుమ్ముల అంజయ్య,తుమ్మనపల్లి నరేష్ వేముల రాకేష్ ఈదుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాగు భూముల గుర్తింపు సర్వే.!

మల్హర్ రావు: రైతుభరోసా అమలులో భాగంగా సాగులో ఉన్న వ్యవసాయ భూములను గుర్తించేందుకు వ్యవసాయ, రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు మండలంలో గరువారం సర్వే నిర్వహించారు. ఈనెల 20 వరకు నిర్వహించే క్షేత్రస్థాయి సర్వేలో లేఅవుట్లుగా మారిన భూములు, రోడ్లు, ఇండస్ట్రియల్, రాళ్లు, రప్పలు, గుట్టలతో ఉండి సాగు చేయని భూములు, వివిధ అవసరాలకోసం ప్రభుత్వం సేకరించిన భూములను గుర్తించి రైతు భరోసా నుంచి తొలగించనున్నారు. కాగా, మండలంలో తాడిచర్ల, వల్లెకుంట గ్రామాల్లోని సర్వేను మండల ప్రత్యేకాధికారి అవినాశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారుల ఎంపిక చేయటంలో ప్రణాళికబద్ధంగా ముందుకెళ్లాని సూచించారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ ఏడీఏ శ్రీపాల, మండల వ్యవసాయ అధికారి శ్రీజ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలి





మహబూబాబాద్ జిల్లా, జనవరి 17 (తీన్మార్ న్యూస్): రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం తొర్రూర్ పట్టణంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాల్ లో రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ మరియు రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెట్ ధరించాలని అన్నారు. అనంతరం రవాణా శాఖ అధికారులు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై వివరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించాలని అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవాలని, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై అందరికీ అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం హెల్మెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామ చంద్రయ్య, తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, డి టి ఓ జైపాల్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.సాయి చరణ్, మదర్ వాలంటరీ ఆర్గనైజేషన ప్రతినిధి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక సర్వేలో లోటుపాట్లుకు లేకుండా నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 17 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు సిద్ధం చేసిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక సర్వేలో ఎలాంటి లోటుపాట్లుకు తావులేకుండా ఖచ్చితత్వం తో నమోదులు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం కాటారం మండలం కొత్తపల్లిలో జరుగుతున్న రైతు భరోసా, ఆహార భద్రతా కార్డుల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు. విచారణ టీములు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయానికి పనికి రాని భూముల వివరాల పక్కాగా నమోదులు సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణ వచ్చే టీములకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి గ్రామసభల్లో జాభితా ప్రదర్శన చేసి అర్హులను ఎంపిక చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ సిబ్బందిని అభినందించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని జాబితాలో పేర్లు లేని కుటుంబాలు సర్వే అధికారి వద్ద తన పేర్లు నమోదుచేసుకోవచ్చునని తెలిపారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు, రాళ్లు, రప్పలు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా? వస్తే అట్టి కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎంపిడిఓ బాబు, ఎంపివో వీరస్వామి, నాయబ్ తహసీల్దార్ రామ్మోహన్, ఏఈఓ దివ్య జ్యోతి, కార్యదర్శి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియ పకడ్బందీగా జరగాలి

### విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు
### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



ఆత్మకూర్ జనవరి 17 తీన్మార్ న్యూస్:-
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలుకు అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పకడ్బందీగా జరగాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.పథకాలకు అర్హుల గుర్తింపు విషయమై శుక్రవారం ఆత్మకూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం పథకాలకు అర్హుల గుర్తింపు సర్వే ప్రక్రియ ఎలా జరుగుతుందో పరిశీలించేందుకు మండల పరిధిలోని మూలమళ్ళ గ్రామం ఆకస్మికంగా సందర్శించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు సమయానికి విధులలో లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతు భరోసా అమలు కోసం మండల పరిధిలో వ్యవసాయేతర, నాలా భూముల గుర్తింపు ప్రక్రియ పకడ్బందీగా, వేగవంతంగా చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయతర భూములను గుర్తించే ప్రక్రియను చేపట్టిన వ్యవసాయ విస్తరణ అధికారులకు తహసీల్దార్, ఎంఏఓ ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ, పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆలస్యం చేయకుండా వ్యవసాయెతర భూములు, లే అవుట్లు చేసినవి, భూసేకరణ చేసినవి తదితర భూములను గుర్తించలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల జాబితాను వెంటబెట్టుకుని పంచాయతీ కార్యదర్శులు అర్హుల గుర్తింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి మండలంలో ఉన్న జాబ్ కార్డుల ఆధారంగా కుటుంబ ఆర్థిక స్థితిగతులు, వారి పేరు పై ఏమైనా భూమి ఉన్నదా అనే వివరాలు పకడ్బందీగా పరిశీలించాలని సూచించారు. ఉపాధి హామీ కూలీల జాబితా ఆధారంగా వారి ఆధార్ వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు సరిగా ఉన్నాయా లేవా చెక్ చేయాలన్నారు. అదేవిధంగా, ఇందిరమ్మ ఇండ్ల కోసం చేసిన సర్వే ఆధారంగా తయారుచేసిన జాబితాపై సూపర్ చెక్ చేయాలని ఆదేశించారు.ఆయా గ్రామాల్లో నిజంగా అద్దెకు ఉంటున్న వారి జాబితాను గుర్తించాలని సూచించారు. ఇల్లు లేని నిరుపేదలకే లబ్ధి చేకూర్చడమే ఈ పథకం లక్ష్యమని సర్వే ఆధారంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని చెప్పారు. ఇట్టి సమావేశంలో ప్రత్యేక అధికారి బీరం సుబ్బారెడ్డి, తహసిల్దార్ చాంద్ పాషా, ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



ఆత్మకూర్ జనవరి 17 తీన్మార్ న్యూస్:-
యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన 2025 నూతన క్యాలెండర్ ను పట్టణంలో ని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుతుబ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ దేశానికి వెన్నెముకగా ఉన్న యువతను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసి ఎందుకు కొరగాకుండా చేస్తున్నాయని ఆరోపించారు. యువతకు ఉపాధి కల్పించాలని వారి వారి అర్హతలను బట్టి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అబ్రహం పట్టణ కార్యదర్శి భాస్కర్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఏ రవీందర్ సౌలు మైబు జాక్స్ మార్టిన్ అభి పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మాటూరి సతీష్



రేగొండ, జనవరి 17 (తీన్మార్ న్యూస్): అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇంట్లో ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మాటూరి సతీష్ డిమాండ్ చేశారు. రేగొండ మండలం కోటంచ గ్రామంలో డివైఎఫ్ఐ మండల కన్వీనర్ బోగిరి నితిన్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడారు. పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేయాలని, చాలామంది నిరుపేదలకు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూములు ఇస్తామని మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయకుండానే నిరుపేదలైన ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే పారదర్శకంగా నిర్వహించాలని, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేదలకు చేరే విధంగా సర్వే జరగాలని, పేదలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కన్వీనర్ బోగిరి నితిన్, నాయకులు పెండెల రాజు,రాజకుమార్,అఖిల్,పాణి,శివ,రమేష్ లు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నుండి విద్యార్థులను కాపాడాలి

### అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి



ములుగు జిల్లా, జనవరి 17 (తీన్మార్ న్యూస్): మత్తు పదార్థాల వినియోగం బారిన పడకుండా విద్యార్థులను కాపాడాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. ఎక్సైజ్, పోలీసు అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎక్సైజ్, పోలీస్ సహా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని అన్నారు. అక్కడ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వాడకం పూర్తిగా నిరోధించాలని సూచించారు. ఎక్కడైనా, ఎవరైనా డ్రగ్స్ వినియోగించినట్లు తేలితే వారికి డి అడిక్షన్ సెంటర్ లో కౌన్సిలింగ్ ఇప్పించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని సూచించారు. ఏవైనా అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిసిఆర్బీ డి ఎస్ పి కిషోర్, ఆంటీ నార్కోటిక్ డి ఎస్ పి సైదులు, కలెక్టరేట్ కార్యాలయ సూపర్ ఇండెంట్ మహేష్ బాబు, డి ఈ ఓ పాణిని, డిఐఓ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా పట్టణ అభివృద్ధి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



వేములవాడ : పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనిలో కమ్యూనిటీ హాల్ ను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస మాట్లాడుతూ .. వేములవాడ లోని ఓల్డ్ అర్బన్ కాలనిలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం అభినందనీయం అని అన్నారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా వేములవాడ పట్టణం అభివృద్ధి,ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే ప్రక్రియ ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఈ నెల 21 నుండి ప్రతీ గ్రామాల్లో, పట్టణాల్లో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది అని సూచించారు.10 సంవత్సరాలుగా పేద ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లను జనవరి 26 నుండి మంజూరు చెయ్యబోతున్నట్లుగా వారు తెలిపారు.ముంపు గ్రామాల ప్రజలకు 238 కోట్లతో 4696 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది,ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా రైతులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.భూమి లేని నిరుపేదలకు 12 వేల ఆర్థిక సహాయం..సమాంతరంగా వేములవాడ పట్టణ, రాజన్న ఆలయ అభివృద్ధి తెలిపారు. 47 కోట్లతో రోడ్డు వెడల్పు,77 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ,35 కోట్లతో అన్నదాన సత్రం ఏర్పాటు..రాజకీయాలకు అతీతంగా వేములవాడ నియోజకవర్గ అభ్రివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోనె అన్వేష్, కౌన్సిలర్లు సిరిగిరి చందు, నిమ్మ శెట్టి విజయ్, గోలి మహేష్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాజు, తోపాటు కాలనీ ప్రజలు తదితరులు ఉన్నారు.

# 21న ఆశా వర్కర్ల సమస్యలపై జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి..

**- ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి**

**- పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలి**

**- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్**



కంఠేశ్వర్ : జనవరి 21న ఆశా వర్కర్ల సమస్యలపై జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఏవో కి ఆశ వర్కర్ల సమస్యలపై జరిగే జనవరి 21న మహాపాదయాత్ర గురించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. జనవరి 21న ఆశా వర్కర్ల సమస్యలపై జరిగేమహా పాదయాత్రను జయప్రదం చేయాలనీ ఆమె అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. బిఆర్ఎస్ కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ఆశాలకు వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఆశాల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఆశాల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం చేయలేదు. ఈ కాలంలో ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/- లు నిర్ణయం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరంచాలని కోరుతూ జిల్లా ఉన్నతాధికారులకు మరియు జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తులు చేశారు. ఇప్పటికీ నిరంతరం నిరసనలు, పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేనట్లు వ్యవహరిస్తున్నది. ఈ పరిస్థితిలో ఆశాల సమస్యల పరిష్కారం కోసం జనవరి 21న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి కొత్త కలెక్టర్ కార్యాలయం వరకు మహాపాదయాత్ర ఉంటుంది. ఈ పాదయాత్రను ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుకన్య, రేణుక, గంగామణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దృఢత్వం: ఎస్సై క్రాంతి కిరణ్



పెద్దవంగర: క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతకు దోహదపడతాయని ఎస్సై క్రాంతి కిరణ్ అన్నారు. చిట్యాల గ్రామంలో శ్రీ గోమాత మిత్ర మండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడా పోటీలను ఎస్సై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడా పోటీల నిర్వహణ ద్వారా క్రీడాకారుల్లో ఒత్తిడి దూరమవుతుందని, స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. క్రీడల్లో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల వెంకట రంగారెడ్డి, గుంటుక వెంకన్న, రాపోలు సామ్రాట్ గుంటుక మహేష్, జనసేన మండల అధ్యక్షుడు దెశెట్టి వెంకట్, కోల రాము, ఆదిత్య, ఎండీ పాషా తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలు..



బాల్కొండ : నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్మూర్ మోటరు వెహికిల్ ఇన్స్పెక్టర్ వివేకానందరెడ్డి హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్రెడ్డి, బాల్కొండ, మెండోరా ఎస్ఐ లు నరేశ్, నారాయణతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు రవాణాశాఖ మాసఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోందని అన్నారు. ఇప్పటికే రోడ్డు భద్రత, ఎన్ఫో ర్స్మెంట్లో 113 మంది ఆఫీసర్లను రిక్రూట్మెంట్ చేసిందని తెలిపారు. పోలీస్, ఆర్టీఏ సంయుక్తంగా 50 శాతానికి పైగా ప్రమాదాలను తగ్గించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు చెప్పారు. మైనర్లు వాహనాలు నడపరాదని అన్నారు. ప్రమాదం జరిగితే సంబంధిత వాహన యజమానుల లైసెన్స్ రద్దుతోపాటు, వెహికిల్ సీజ్ చేస్తామని, జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలపై చర్యలు తీసుకుంటామన్నారు.

# మరణంలోనూ వీడని స్నేహబంధం..




తాడ్వాయి : వారు ఇద్దరు ప్రాణ స్నేహితులు. వాళ్ళిద్దరూ క్లాస్మెంట్స్ లు కూడా. అనారోగ్యానికి గురై ఇద్దరూ, ఒకరు రాత్రి, ఒకరు తెల్లవారి ఉదయం ఇద్దరు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. సేమ్ మండలం, తాడ్వాయి మండలం కామారం (పిటి) గ్రామానికి చెందిన కొర్నెబెల్లి లక్ష్మీనారాయణ(52), ఇదే మండలం నర్సాపూర్ పిఏ గ్రామంలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం విధులు నిర్వహిస్తున్నారు. ఇంకో మిత్రుడు తాటి నరసయ్య(50) సేమ్ మండలం, గంగారం గ్రామంలో రైతు గా జీవిస్తున్నాడు. వీళ్ళిద్దరూ మంచి మిత్రులు. కొర్నెబెల్లి లక్ష్మీనారాయణ ప్రతిరోజు ఉదయం గంగారం మీది నుండే నర్సాపూర్ స్కూల్ కు వెళ్లాలి.

వీరిద్దరూ కలుసుకొని యోగక్షేమాలు మాట్లాడుకుంటారు. కాగా వీరిద్దరూ ఒక్కసారిగా ఉన్నట్టుండి అనారోగ్యం పాలై కొర్నెబెల్లి లక్ష్మీనారాయణ(టీచర్), 16వ తారీకు గురువారం సాయంత్రం మృతిచెందగా, తాటి నర్సయ్య(రైతు) ఉదయం 8 గంటలకు మృతి చెందాడు. ఇద్దరు మంచి మిత్రులు 8 గంటల వ్యవధిలోనే అనారోగ్యంతో మృతి చెందడంతో వారి గ్రామాలలో బంధువులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. రెండు గ్రామాల ప్రజలు శోకసాద్రంలో మునిగిపారు. మృత్యు అనారోగ్యంతో కూడా ఇద్దరిని తీసుకపోవడం, ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టుకున్నారు.

# సాగులో ఉన్న భూములను గుర్తించాల్సిందే..



భీంగల్ రూరల్ : భీంగల్ మండలం జాగీర్యాల గ్రామంలో రైతుభరోసా అమలులో భాగంగా సాగులో ఉన్న వ్యసాయ భూములను గుర్తించేందుకు మండల ఎమ్ ఆర్ ఓ, పై అధికారులు అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే మొదలుపెట్టడం జరిగింది.

ప్రభుత్వం ఈనెల 26 నుంచి రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభిస్తోంది. గతంలో బీఆర్ఎస్? ప్రభుత్వం రైతుబంధు పేర ఎకరానికి 10 వేల సాయాన్ని అందించగా కాంగ్రెస్? ప్రభుత్వం రైతుభరోసా పేరిట ఆర్థికసాయాన్ని 12 వేలకు పెంచింది. ఈ పథకాన్ని సాగులో ఉన్న భూములకే వర్తింపచేయాలన్న ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే జరపనుంది. ఈ కార్యక్రమంలో ఏ ఓ దివ్య, గ్రామ కార్యదర్శి అర్చన, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పంచాయతీ కార్యదర్శకులకు షాక్




తెలంగాణ రాష్ట్రంలోని పంచాయతీ కార్యదర్శులకు బిగ్ షాక్ ఇచ్చింది రేవంత్ రెడ్డి సర్కార్. నల్గొండ జిల్లాలో అనుమతి లేకుండా నెలల పాటు విధులకు గైర్హాజరు అయిన వారిపై చర్యలు తీసుకుంది.

నెలలుగా విధులకు హాజరు కాని 99 మంది పంచాయతీ కార్యదర్శుల సర్వీసును%ా% బ్రేక్ చేసారు నల్గొండ జిల్లా కలెక్టర్.

దీంతో గైర్ హాజరు అయిన కాలానికి సంబంధించిన సర్వీసు వారు కోల్పోబోతున్నారన్నమాట. దీనివల్ల సర్వీస్ రెగ్యులరైజేషన్ అలాగే ఇంక్రిమెంట్లు, పెన్షన్ విషయంలో వారికి తీవ్ర నష్టం వాటిల్లి ఛాన్స్ ఉంటుంది. ఇక ఈ 99 పంచాయతీ కార్యదర్శిలను మళ్లీ విధుల్లోకి తీసుకోవడం జరిగింది. కాకపోతే స్థానాచలనం చేశారు. ఇక ఈ 99 మంది పంచాయితీ కార్యదర్శులపై యాక్షన్ తీసుకున్న నేపథ్యంలో మిగతా కార్యదర్శులు కూడా అలర్ట్ అవుతున్నారు. సెలవులు పెట్టకుండా రెగ్యులర్గా డ్యూటీకి వెళ్లాలని డిసైడ్ అవుతున్నారు

# ఆదివాసీల సమస్యలపై 21 ఛలో హైదరాబాద్ ..

**– టీఏజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్**



ఆదిలాబాద్ టౌన్: ఆదివాసీల సమస్యల పరిష్కారానికై ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టీఏజీఎస్)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం లోని సుందరయ్య భవనం లో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆదివాసి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలలో ఆదివాసీల రిజర్వేషన్ తొలగింపుకు వ్యతిరేకంగా, ఆదివాసి చట్టాలను అమలు చేయాలని అన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసీల అభివృద్ధి విద్య, వైద్యం, భూములకు పట్టాలు, ఉద్యోగ కల్పనా, బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని జనవరి 21న ఛలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ఎదుట జరిగే ఆదివాసీలా మహాగర్జన ను తెలంగాణ జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత పదేళ్ళ పాలనలో ఆదివాసి హక్కులను తొలగించడం, ఆదివాసి చట్టాలను నీరుగార్చడం, ఆదివాసీలను అడవి నుండి, భూమి నుండి నిరాశ్రయులను చేయటం, అడవుల ప్రైవేటీకరణ పేరుతో నూతన అటవీ చట్టం తీసుకువచ్చి ఆదివాసీల గ్రామసభ 1/70, 5వ, 6వ షెడ్యూల్ హక్కులను కాలరాస్తుందన్నారు. ఈ పదేండ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలలో ఆదివాసీల రిజర్వేషన్ క్రమంగా తగ్గించడం, ప్రైవేట్ ఏజన్సీల ద్వారా కాంట్రాక్ట్ పద్ధతుల్లో ఏజన్సీ ప్రాంతాల్లో ఉద్యోగాల భర్తీ చేపట్టి గిరిజన రిజర్వేషన్స్ లేకుండా చేస్తుందన్నారు.

రైల్వే, బ్యాంకింగ్, ఎల్ ఐసి, ఎండిఎం, ఆశా, అంగన్వాడీ ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో కొత్త ఉద్యోగాలు ప్రైవేట్ ఏజన్సీల ద్వారా ఉద్యోగాల భర్తీ చేపట్టడంవల్ల అందులో ఎస్టీ రిజర్వేషన్ అమలు కావడం లేదన్నారు. ఫలితంగా గిరిజన యువత తీవ్రంగా నష్టపోతుందన్నారు. ఇది పూర్తిగా రిజర్వేషన్లను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని ఆదివాసీలకుతీవ్ర నష్టంచేకూరుస్తుందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఏర్పాటు చేసిన ఐటిడిఏల స్వయం ప్రతిపత్తి ప్రశ్నార్థకంగా మారిందని, ఐటిడిఏ ఉత్సవ విగ్రహాలుగా మారి నిర్వీర్యం అవుతున్నాయన్నారు. పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, అటవీ హక్కుల చట్టం అమలు కోసం రోడ్డు మ్యాప్ ప్రకటించాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం హక్కు పత్రాలు అందరికీ ఇవ్వాలన్నారు తునికాకు దొరికే అన్ని చోట్ల ఆకు సేకరణ జరపాలన్నారు. టెండర్లు నిర్వహించాలన, తునికాకు కళ్ళాలను యూనిట్ల నుండి మూసివేసే ఆలోచన విరమించుకోవాలి పెండింగ్లో ఉన్న తునికాకు బోనస్ తక్షణ కూలీల ఖాతాల్లో వేయాలన్నారు. ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ వేయాలని, జీవో ఎంఎస్ నెంబర్ మూడును పునరుద్ధరించాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. వ్యవసాయానికి బోర్లు త్రీఫేస్ కరెంటు ఇవ్వాలని, గిరిజనులందరికి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. ప్రతి గిరిజన కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని గిరిజనులందరికీ రైతు బంధు వర్తింప చేయాలని రేషన్ కార్డు లేని గిరిజనులందరికి రేషన్ కార్డులు అందించాలన్నారు. సమస్త6 జిల్లా ఉపాధ్యక్షులు కోవా శకుంతల, మంజుల, నాయకులు స్వామి, ఆశన్న, మోహన్, నాయకులు ఉన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల..

**– 21 తులాల బంగారం, రూ.5 వేల అపహరణ**



హైదరాబాద్: ఊరెళ్లి వచ్చేసరికి ఇంట్లోఉన్న బంగారాన్ని దొంగలు దోచుకెళ్లారు. పేట్బషీరాబాద్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బౌద్ధనగర్ పక్కనే ఉన్న విజయహోమ్స్లో 10 నంబరు విల్లాలో ఉంటున్న శ్యామల ఉదయ్సాయి ప్రసన్న సంక్రాం కి ఈ నెల 12వ తేదీన ఖమ్మం వెళ్లింది. తిరిగి 15వ తేదీ సాయంత్రానికి బౌద్ధనగర్కు వచ్చింది. ఇంట్లోకి వెళ్లి చూసేసరికి బీరువా తాళాలు పగలుకొట్టి, వస్తువులన్నీ చిందర వందరగా పడి ఉన్నాయి.

బీరువాలో ఉంచిన 13 తులాల మ్యాంగో హారం, అయిదు గాజులు, నల్లపూసల గొలుసు, చెవి రింగులు మొత్తం కలిపి 21 తులాల బంగారాన్ని, రూ.5 వేలు నగదును దోచుకెళ్లారు. గురువారం ఇంటి యజమాని ఉదయ్ సాయిప్రసన్న పేట్బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలను సేకరించి, ఆ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాలను జల్లెడ పడుతున్నారు. విల్లా వెనుక భాగంలో ఉన్న ఖాళీస్థలం నుంచి ప్రహరీ దూకిన దొంగ విల్లాకు ఉన్న గ్రిల్స్ను తొలగించి, ఇంట్లోకి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు. గదిలో ఉన్న వెండి వస్తువులను దొంగలు వదిలి వేసి వెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయం

**ఎంఎల్ఏ మహేశ్వర్ రెడ్డి..**



సారంగాపూర్: ఆలయ కమిటీ క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయం అని ఎంఎల్ఏ మహేశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని పొట్య గ్రామపంచాయతీ పరిధిలోని బండ రేవు తండాలోని నాను మహారాజ్ 32వ జాతారోత్సవానికి నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి హాజరై నాను మహారాజ్, జగదంబ దేవి ఆలయలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఎంఎల్ఏ మహేశ్వర్ రెడ్డి ని శాలువా పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆటల పోటీలు ప్రారంభించారు. గెలుపొందిన జట్టుకు బహుమతులు అందజేసి మాట్లాడారు. ఆలయ నిర్వాహకులు జాతర సమయంలో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, కుస్తీ వంటి వివిధ క్రీడల నిర్వహణను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడలతో మానసిక ఆనందం తోపాటు క్రీడాకారులకు ఉపాధి ఉద్యోగాలు సైతం లభిస్తాయని అన్నారు. గత కొన్ని సంవ్సరాలుగా ఆలయ కమిటీ క్రీడలను నిర్వహించడాన్ని అభినందించారు. అనంతరం జాతర నిర్వహణకు రూ.32 వేలు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, రావుల రామ్ నాథ్,నాయకులు మెడిసెమ్మ రాజు, విలాస్, రామ్ శంకర్ రెడ్డి, గంగారెడ్డి, కె.రాజేశ్వర్ రెడ్డి, కరుణ సాగర్ రెడ్డి, వీరయ్య, ఎల్లన్న, నరేష్, విజయ్, దావూజి నాయక్, నారాయణ నాయకు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# పునర్విభజన చట్టం ప్రకారమే

- కృష్ణా జలాలపై వాదనలు
- అదనపు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్పై తొలుత విచారణ
- ట్రిబ్యునల్ కీలక నిర్ణయం



హైదరాబాద్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ వ్యవహారంలో ట్రిబ్యునల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం సమర్పించిన 'అదనపు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్'పై మొదట విచారణ చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. పునర్ విభజన చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ అంశంపై మొదట వాదనలు వింటామని స్పష్టం చేసింది. 811 టీఎంసీల్లో రెండు రాష్ట్రాల వాటా తేల్చడం ముఖ్యమని ట్రిబ్యునల్ పేర్కొంది. సెక్షన్ 3 ప్రకారం రెండు రాష్ట్రాలకు కేటాయింపులపై ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు వాదనలు వింటామని తెలియజేసింది. ఆ తర్వాతే సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయింపులలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. గురువారం ఢిల్లీలో జరిగిన కృష్ణా ట్రిబ్యునల్లో తెలంగాణ ప్రభుత్వం తన వాదనలను బలంగా వినిపించింది. గత పదేండ్లుగా రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకం 66:34 నిష్పత్తిలో కొనసాగుతున్నది. శాశ్వతంగా పరిష్కరించే దిశగా మధ్యంతర దరఖాస్తు ద్వారా కేడబ్ల్యూడీటీ-2 ఎదుట ప్రస్తావించడం ద్వారా బలంగా సవరించాలని కోరింది. తెలంగాణ తరపున సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్, సెక్షన్ 89 కింద రూపొందించిన అంశాలు, తదుపరి సెక్షన్ 89 కింద రూపొందించిన అంశాలు, తదుపరి రెఫరెన్స్ కింద రూపొందించిన అంశాలు, కొన్ని అదనపు అంశాలు మినహాయించి అన్నీ సమానంగానే ఉన్నాయని వాదించారు. ఈనేపథ్యంలో ట్రిబ్యునల్ తొలుత సెక్షన్ మూడు అంశాలు విచారణ పరిధిలోకి తీసుకోవాలని కోరారు. తెలంగాణకు న్యాయంగా బేసిన్ ప్రమాణాల ప్రకారం 70 శాతం నీటి కేటాయింపులు జరగాలని విజ్ఞప్తి చేశారు. కానీ, నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 30 శాతం నీటిని మాత్రమే తెలంగాణ వినియోగానికి కేటాయించింది. వాటిని కొనసాగించడానికి ఆంధ్రప్రదేశ్ కావాలనే కాలయాపన చేస్తున్నదన్నారు. కేఆర్ఎంబీ వద్ద తాత్కాలికంగా పదేండ్ల కింద కేవలం ఒక సంవత్సరం కోసం ఒప్పుకున్న 66:34(ఏపీ:టీజీ) నీటి వినియోగాన్ని ఈ ఏడాదితోపాటు తరువాత కూడా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ ఆశిస్తున్నదని గుర్తు చేశారు. తెలంగాణ తనకు రావాల్సిన 70:30(టీజీ:ఏపీ) నీటి వాటాను ట్రిబ్యునల్ కేటాయింపుల ద్వారా పొందాలని భావిస్తున్నట్టు చెప్పారు.

# ఖమ్మం జిల్లాలో క్రికెట్ ఆడుతూ మైదానంలో కుప్పకూలిన యువకుడు

**– గుండెపోటుతో మృతి చెందినట్లు ప్రకటించిన వైద్యులు**




ఖమ్మం జిల్లాలో ఓ యువకుడు క్రికెట్ ఆడుతూ కుప్పకూలిపోయాడు. దీంతో అతనిని ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అతడు గుండెపోటుతో మరణించినట్లుగా వైద్యులు ప్రకటించారు. జిల్లాలోని కూసుమంచి మండల కేంద్రంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇక్కడ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతోంది. ఈ టోర్నమెంట్లో విజయ్ అనే యువకుడు ఒక్కసారిగా మైదానంలో పడిపోయాడు. దీంతో నిర్వాహకులు అతనిని ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు గుండెపోటు కారణంగా మృతి చెందినట్లు తెలిపారు. దీంతో టోర్నమెంట్ ప్రాంగణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# విద్యార్థినిపై లైంగికదాడి

**- హాస్టల్ యజమాని, డ్రైవర్ అఘాయిత్యం**

**- పోలీసులకు బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు**



రంగారెడ్డి: ఇంజినీరింగ్ విద్యార్థినిపై అమానుష ఘటన చోటుచేసుకుంది. హాస్టల్ నిర్వాహకుడు, డ్రైవర్ కలిసి లైంగికదాడికి ఒడిగట్టారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్టేషన్ పరిధిలోని మంగళపల్లిలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మంగళపల్లిలోని ఓ ప్రయివేటు హాస్టల్‌లో ఉంటోంది. సంక్రాంతి సెలవులకు ఇంటికి వెళ్లిన ఆమె సెమిస్టర్ పరీక్షకు హాజరయ్యేందుకు ఈ నెల 15న మధ్యాహ్నం హాస్టల్‌కు వచ్చింది. గదిలో ఒంటరిగా నిద్రిస్తున్న విషయాన్ని గమనించిన ఆ హాస్టల్ నిర్వాహకుడు, డ్రైవర్ పక్కనబోయిన అజిత్‌తో కలిసి రాత్రి 11 గంటల సమయంలో గదిలోకి ప్రవేశించి ఆ విద్యార్థినిపై లైంగికదాడి చేశారు. విషయాన్ని బాధితురాలు తల్లిదండ్రులకు చెప్పింది. కుటుంబసభ్యులు విద్యార్థినితో కలిసి ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. ఆ విద్యార్థినిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. కేసు దర్యాప్తులో ఉన్నట్టు ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భూమికి భూమి.. లేదా ఎకరాకు కోటి పరిహారం ఇవ్వాలి

**- గ్రీన్ ఫీల్డ్ భూ నిర్వాసితులకు అండగా ఉంటాం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ**



కందుకూరు: గ్రీన్‌ఫీల్డ్ భూ నిర్వాసితులకు భూమికి భూమి లేదా.. ఎకరాకు కోటి రూపాయల పరిహారం అందజేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ఆధ్వర్యంలో కందుకూరు మండల పరిధిలోని రాచులూరు, గాజుల బురుజుతండాలో రైతుల పొలాలను పరిశీలించారు. అనంతరం కందుకూరు పాషా నరహరి స్మారక కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. గ్రీన్‌ఫీల్డ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూములను తక్కువ ధరకు, బలవంతంగా లాక్కోవాలని చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తిమ్మాపురం, లేమూరు, అగర్మియాగూడ, రాచులూరు, మీరుఖాన్‌పేట్, పంజాగూడ, గుమ్మడవల్లి గ్రామాలు, ఇబ్రహీంపట్నం మండలంలోని రెండు మూడు గ్రామాల్లో 400 మందికిపైగా రైతుల భూములను తీసుకునేందుకు సర్వే చేశారని తెలిపారు. గ్రామ సభలు నిర్వహించి రైతులకు పరిహారం ఇచ్చిన తర్వాతే భూముల సర్వేలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన ఉంటామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు మాట మార్చిందని విమర్శించారు. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తామని, గ్రామ సభలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్, దుబ్బాక రామచందర్, కవిత, చంద్రమోహన్, జగన్, మధుసూదన్‌రెడ్డి, నాయకులు బుట్టి బాలరాజు, ఏర్పుల శేఖర్, బుగ్గ రాములు, పి.అంజయ్య, రాయిచెట్టు చందు, అంకగాళ్ల కుమార్, బుడ్డీరపు శ్రీనివాస్, గౌర శ్రీశైలం, ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు స్వేచ్ఛగా పని చేయాలి

**- తప్పులు చేసి జైలు పాలు కావద్దు**

**- ఫిబ్రవరి మొదటి వారంలో మిషన్ భగీరథ స్పెషల్ డ్రైవ్**

**- గురుకులాలపై విష ప్రచారాన్నితిప్పికొట్టండి : పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**



హైదరాబాద్: అధికారులు, సిబ్బంది నిబంధనలకు అనుగుణంగా స్వేచ్ఛగా పనిచేయాలనీ, తప్పులు చేసి జైలు పాలు కావద్దని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అభిప్రాయ పడ్డారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగులు శాఖకు వన్నె తెచ్చేలా పని చేసి, వాస్తవాలను నివేదించడం ద్వారా ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. మంత్రుల మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దని వ్యాఖ్యానించారు. అధికారులు, అమాత్యులు వేర్వేరు కాదన్నారు. మీరు పొరపాట్లు చేసి మమ్మల్ని ఇబ్బందుల పాలు చేయొద్దని సూచించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పెండింగ్ బిల్లులు రూ. 300 కోట్లు విడుదల చేశామని చెప్పారు. ఫిబ్రవరి మొదటి వారంలో మిషన్ భగీరథ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వేసవి సన్నద్ధతలో భాగంగా గ్రామస్థాయిలో అన్ని నల్లా కనెక్షన్లను చెక్ చేయాలని ఆదేశించారు. తాగునీరు కలుషితం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మల్టీపర్పస్ వర్కర్ల వేతన బకాయిలను సైతం విడుదల చేశామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి గర్భిణి, బాలింత, చిన్నారికి పోషకాహారంఅందించాలని ఆదేశించారు. ఆ దిశలో జిల్లా సంక్షేమ అధికారులను సన్నద్ధం కావాలని చెప్పారు. దివ్యాంగుల పరికరాల కోసం తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. సమీక్షలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, డైరెక్టర్ సృజన, టీజీఐఆర్డీ డైరెక్టర్ నిఖిల, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధం...చివరకు ఏం జరిగిందంటే..

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పుప్పాలగూడలో జరిగిన జంట హత్యలు కలకలం రేపిన విషయం తెలిసిందే.. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగుచూశాయి.. అనంత పద్మనాభస్వామి ఆలయ సమీపంలోని గుట్టల వద్ద దారుణ హత్యకు గురైన యువతి, యువకుడిని పోలీసులు గుర్తించారు. యువకుడిని మధ్యప్రదేశ్‌కు చెందిన అంకిత్ సాకేత్ (25) గా, మహిళను ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బిందు దివాకర్ (25) గా గుర్తించారు. అయితే.. వివాహేతర బంధమే ప్రాణాలు తీసిందని పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. అయితే.. డబుల్ మర్డర్ కు కొద్దిరోజుల ముందు బిందు, సాకేత్ అదృశ్యమైనట్టు వేర్వేరు పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. దీంతో హత్యకు గురైంది వారిద్దరేనని పోలీసులు నిర్ధారించారు. ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నట్లు సమచారం..పోలీసులు, స్థానికుల సమాచారం ప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బిందు, దివాకర్ దంపతులు? ఉపాధి కోసం కొంత కాలం క్రితం హైదరాబాద్‌కు వచ్చారు. ఈ దంపతులు మొదట్లో శంకర్‌పల్లిలో ఉండేవారు. దివాకర్ ప్లంబర్‌గా పనిచేస్తున్నాడు. వీరికి ముగ్గురు పిల్లలున్నారు.. అయతే.. అక్కడ నివసించే సమయంలో హౌస్‌కీపింగ్ పనిచేసే సాకేత్‌తో బిందుకు పరిచయం ఏర్పడింది.. అది కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. ఇది తెలిసి దివాకర్ తన కుటుంబాన్ని వనస్థలిపురంలోని చింతల్‌కుంటకు మార్చాడు.అయితే.. ఆ తర్వాత కూడా వీరు కలుసుకునేవారు.. ఈక్రమంలోనే.. కొద్దిరోజుల క్రితం బిందు, సాకేత్ ఇళ్లనుంచి బయటకు వెళ్లిపోయారు.. భార్య కనిపించడం లేదని దివాకర్ ఈనెల 8న వనస్థలిపురంలో ఫిర్యాదు చేశాడు.. 11న సాకేత్ మాయమయ్యాడని అతని సోదరుడు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు..ఈ క్రమంలోనే.. ఈనెల 14న నార్సింగి పుప్పాలగూడ అనంత పద్మనాభస్వామి గుట్టల్లో రెండు మృతదేహాలున్నట్టు స్థానికులు నార్సింగి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు.. క్వారీగుంత వద్ద సాకేత్ మృతదేహం ఉండగా.. ఒంటిపై కత్తిపోట్లు, ముఖంపై గ్రానైట్‌రాయితో కొట్టినట్టు ఆనవాళ్లు లభించాయి.. కొద్ది దూరంలో బిందు మృతదేహం ఉంది. తలపై రాయితో కొట్టినట్లు గాయలున్నాయి. ఈనెల 11న వీరిద్దరూ హత్యకు గురై ఉండొచ్చని, హత్యాప్రదేశంలో నలుగురుకు మించి ఉండొచ్చని పోలీసులు పేర్కొంటున్నారు.. ఇదే ప్రదేశంలో మద్యం సీసాలు కూడా లభించాయి.. అయితే.. హత్యకు ముందు ఏం జరిగిందన్న విషయంపై పోలీసులు భిన్న కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.సాకేత్ బిందుతో వ్యభిచారం చేయిస్తున్నట్లు సమాచారం.. ఈనెల 8న వనస్థలిపురం వెళ్లిన సాకేత్ బైకుపై బిందును తీసుకొని నానక్‌రామ్‌గూడ చేరాడు. అక్కడ ఓ మిత్రుడి గదిలో మూడు రోజులు ఉన్నాడు.. 11న ఫోన్‌కాల్ రావటంతో సాకేత్, బిందు అనంతపద్మనాభస్వామి గుట్టల వద్దకు చేరుకుని? అక్కడున్న వారితో కలిసి మద్యం తాగారు. ఆ తర్వాత గొడవ జరిగిందని.. హత్యలకు దారి తీసిందని పోలీసులు భావిస్తున్నారు. కాగా.. నిందితుల కోసం 5బృందాలు గాలిస్తున్నాయి. ఓ బృందం మధ్యప్రదేశ్ వెళ్లినట్టు పేర్కొంటున్నారు.

# అంబుజాను రద్దు చేయాల్సిందే

**- ప్రభుత్వానికి రైతుల గోడు పట్టదా?**

**- ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన తప్పదు**

**- మీడియా సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**- రామన్నపేటలో బైక్ ర్యాలీ, అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ స్థల పరిశీలన**




నల్లగొండ: యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో జనవాసాల మధ్య ఏర్పాటు చేస్తున్న అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయాల్సిందేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామన్నపేట పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయం నుంచి వేలాది మందితో కలిసి కొమ్మాయి గూడెం సమీపాన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సేకరించిన స్థలం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ధర్మారెడ్డి కాలువ, వ్యవసాయ భూములను తమ్మినేని పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రామన్నపేట, సిరిపురం, కొమ్మాయిగూడెం గ్రామాలకు చెందిన సాగు భూమి 300 ఎకరాలు కొనుగోలు చేసి.. అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ పెడుతున్నారని అన్నారు. ఇక్కడ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే పంటలు, పశుపక్షాదులు, ప్రజలకు, పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు చెప్పారు. గ్రామాలకు సమీపాన ఇలాంటి ఫ్యాక్టరీలు నిర్మించడం సరికాదన్నారు. ఈ ఆందోళనకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇస్తున్నాయన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో కమిటీ ఏర్పడిందని, ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేసినట్టు గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం ఇప్పటివరకు వెనక్కి తీసుకునే ప్రకటన చేయలేదని, సీపీఐ(ఎం) తరఫున ఫ్యాక్టరీ నిర్మాణం జరిగే ప్రదేశాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడినట్టు చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడ ఫ్యాక్టరీ నిర్మాణం చేయొద్దంటూ వారంతా ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నారని అన్నారు. వాస్తవానికి అదానీ వ్యవహారాలు, అవినీతి దేశానికి కొత్తేమీ కాదన్నారు. ఇటీవల అదానీ వ్యవహారం పార్లమెంటును కుదిపేసిందన్నారు. అమెరికాలో అదానీపై క్రిమినల్ కేసులు నమోద య్యాయని తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వెనక్కి ఇవ్వడంపై తమ పార్టీ హర్షం వ్యక్తం చేస్తోందని అన్నారు.కానీ అదానీ కంపెనీలతో చేసుకున్న అగ్రిమెంట్ ఏం చేశారని ప్రశ్నించారు. రూ.12 వేల 400 కోట్ల అగ్రిమెంట్‌లోనే ఈ రామన్నపేట భూమి కూడా ఉందని చెప్పారు. వీటితోపాటు మరో రెండు సోలార్ ఫ్యాక్టరీలు ఉన్నాయన్నారు. అదానితో చేసుకున్న ఒప్పందాలు బయటికి రావాలని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసుకున్న అగ్రిమెంట్ రద్దు చేయాలని, రైతుల గోడును పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి మెమోరాండం ఇచ్చి వివరిస్తామని అన్నారు. అయినా పరిష్కారం కాక పోతే అన్ని రాజకీయ పక్షాలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, బట్టుపల్లి అనురాధ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జెల్లెల్ల పెంటయ్య, నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్ పాల్గొన్నారు.

# ప్రజలకు మరిన్ని ఉన్నత సేవలు అందించడానికి క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు దారుల ఫీడ్ బ్యాక్ సేకరణ..!

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**



సిద్దిపేట: ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్ నుకు వచ్చి దరఖాస్తు ఇచ్చినప్పుడు వారికి అందుతున్న సేవలు గురించి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఫీడ్ బ్యాక్ ఇచ్చే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పోలీసు కమిషనర్ డాక్టర్ బి అనురాధ అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ ఆవరణ సర్కిల్ కార్యాలయము ఎసిపి కార్యాలయం సిపి కార్యాలయ ఆవరణలో క్యూఆర్ కోడ్ ఉన్న ఐదు పోస్టర్లు అంటించడం జరిగింది. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయము తెలుసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తయారుచేసిన క్యూఆర్ కోడ్ ను లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ యందు, సర్కిల్ కార్యాలయాలు, ఏసిపి ఆఫీసులు, పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు దారుల సంబంధించి వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు, పోలీస్ సిబ్బంది పట్ల ప్రజలు ఏ విధంగా తమ అభిప్రాయం తెలియజేయాలనుకుంటున్నరో అందుకోసం ఏర్పాటు చేయడం జరిగిందే ఈ క్యూఆర్ కోడ్. ఈ క్యూఆర్ కోడ్ వలన పోలీసుల గురించి ప్రజల నుండి వారి అభిప్రాయాలను సేకరించడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యూఆర్ కోడ్ పోస్టర్లు ప్రతి పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాల్లో, ఏసీపీ ఆఫీసులలో ఐదు ప్రదేశాలలో రిసెప్షన్, పోలీస్ స్టేషన్ ముందు బాగాన ప్రజలకు విజబుల్ ఉండే విధంగా ఏర్పాటు చేసామని వెల్లడించారు.

# ఈ నెల ఆఖరు వరకు జియోటాగ్ లేని మగ్గాలకు నెంబర్ ఇవ్వండి

**- చేనేత జౌళి శాఖ కమిషనర్**

**- శైలజా రామయ్యార్**

**- తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్.. మరియు కమిటీ విన్నపం:**

హైదరాబాద్: రాష్ట్రం లో చేనేత మరియు మర నేత కార్మికులకు ఇప్పటివరకు జియోటాగ్ లేని మగ్గాలకు నెంబర్ ఇవ్వాలని కోరుతూ ఉన్నాను. ఫిబ్రవరి 1 నుండి రాష్ట్రం లో చేనేత పథకాలు అమలు అవుతున్న నేపథ్యంలో అందరు చేనేత కార్మికులు లబ్ధి పొందే అవకాశం కల్పించాలని తెలంగాణ చేనేత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ కమిషనర్ కోరుతూ ఉన్నాను జిల్లాల్లో చేనేత మరియు జౌళి శాఖ అధికారుల దగ్గరకు వెళితే పై నుండి ఆర్డర్స్ రాలేదని చెబుతున్నారు చేనేత కార్మికులు అనేక పర్యాయాలు దరఖాస్తు చేసినప్పటికీ జిల్లా అధికారులు మగ్గాల విచారణకు గ్రామాలకు రావడం లేదు నేను స్వయంగా చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలసిన సందర్భంలో మగ్గం ఉన్న ప్రతి కార్మికునికి జియో టాగ్ విధానం అమలు చేస్తామని అది నిరంతర ప్రక్రియ అని తెలియ చేయడం జరిగింది అధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తున్నారు మీ దృష్టికి తీసుకు వస్తున్నాను ఈ నెల ఆఖరు వరకు జిల్లాల ఏడి ఆఫీస్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు వెంటనే విచారణ చేసి నంబరింగ్ ఇవ్వాలని కోరుతూ ఉన్నాను రాష్ట్రం మీ గణాంకాల ప్రకారం 38 వేలు మాత్రమే చేనేత వృత్తి పై ఉన్నారని వీరికే చేనేత పథకాలు అంద నున్నాయని జిఓలో తెలిపారు. ఇంకా రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల పైన జియో టాగ్ లేని మగ్గాలు ఉన్నాయి కావున మేము మా కమిటీ పక్షాన కోరుతూ ఉన్నాను చేనేత పథకాలు అందరికీ లబ్ధి చేకూరే విధంగా కార్యాచరణ: తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ప్రణాళిక అమలు చేయాలని కోరుతూ ఉన్నాను.

# భూమిలేని ఉపాధి కూలీలకు రూ.12 వేలు ఇస్తున్నాం..

**- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**


**- కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి**



సిద్ధిపేట:భూమిలేని ఉపాధి కూలీలకు 12 వేలు ఇస్తున్నామని, రైతులు కందులను మద్దతు ధరకు అమ్ముకోవాలని, గతంలో వడ్లు , పత్తి ,సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహించామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం నాఫెడ్ / టిజి మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు చేసిన 48 గంటలలో పేమెంట్ చేశామని, సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చామని అన్నారు. సిద్దిపేట మార్కెట్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభ చేసుకున్నామని, కందుల మద్దతు ధర రూ.7550 ప్రభుత్వం కందుల కొనుగోలు చేస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనవరి 26 నుండి వ్యవసాయ యోగ్యమైన భూములు రైతు భరోసా ఇస్తున్నామని, రైతు భరోసా 12 వేలకు పెంచామని అన్నారు. రైతు భరోసా కింద గతంలో ఉన్న దానిని 12 వేలకు పెంచామని, రూ 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని, రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. త్వరలోనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇక్కడ పర్యటించి అయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందని అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తున్నామని, గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేవని, కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. పేర్ల మార్పిడి చేసుకోవాలనుకునే వారు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవో సదానందం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, మార్కెట్ కమిటీ సెక్రటరీ వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దరిపల్లి చంద్రం, సూర్య వర్మ, లక్ష్మి, అత్తు ఇమామ్, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, మార్కా సతీష్, అధికారులు, పాల్గొన్నారు.

# ఓఎంఆర్ పద్ధతిలో నీట్ యూజీ-2025 పరీక్ష

హైదరాబాద్: దేశవ్యాప్తంగా వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ యూజీ–2025 పరీక్షను పెన్–పేపర్ (ఓఎంఆర్) పద్ధతిలోనే నిర్వహించనున్నారు. దేశమంతా ఒకే రోజు ఒకే షిఫ్టులో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్టు కేంద్ర విద్య, ఆరోగ్యశాఖల మధ్య సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం నిర్ణయించినట్టు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) వెల్లడించింది. 2024లో 24లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. పరీక్షను నిర్వహించే విధానంపై ఇస్రో మాజీ చైర్మెన్ కస్తూరి రంగన్ చైర్మెన్‌గా నియమించిన నిపుణుల కమిటీ సైతం ఆన్‌లైన్ విధానం (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్–సీబీటీ)లో నీట్ నిర్వహిం చాలని సిఫారసు చేసింది. అయితే, తాజాగా కేంద్ర విద్య, ఆరోగ్య శాఖలు జరిపిన



చర్చల్లో ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించేందుకు నిర్ణయించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

కరీంనగర్: సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలను వేధించడమే పనిగా పెట్టుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎక్కడికిపోయాయని ప్రశ్నించారు. హామీల అమలు ఎక్కడ అని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతు భరోసా, రైతుబీమా పథకాలు ఎక్కడ అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. అక్రమ కేసులతో కేటీఆర్‌ను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ఫార్ములా–ఈ రేసు నిర్వహణకు ప్రపంచ దేశాలు పోటీపడతాయని చెప్పారు. దేశంలోని ఎన్నో రాష్ట్రాలు రేసు నిర్వహణకు పోటీపడ్డాయి. కేటీఆర్ ఎంతో కష్టపడి హైదరాబాద్‌లో ఈ రేసును నిర్వహించారని తెలిపారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచితే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలనను మరిపిస్తున్నారని మండిపడ్డారు. ఫార్ములా–ఈ రేస్ నిర్వహణతో టెస్లా వంటి ఎన్నో పెద్ద కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయని చెప్పారు. ఓటుకు నోటు కేసులో దొంగ కాబట్టి.. రేవంత్ అందరూ దొంగలే అనుకుంటున్నారని విమర్శించారు. అవినీతి అనేదే లేనప్పుడు ఈడీ కేసు ఎలా పెడుతుందన్నారు. ఒకసారి తెలంగాణ ప్రజలు ఆలోచించాలని కోరారు. తెలంగాణలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్‌రావులను అరెస్టు చేసి రాష్ట్రాన్ని దోచుకోవాలని రేవంత్ చూస్తున్నారని ఆరోపించారు.సంజయ్ కుమార్ కోట్లాది రూపాయలకు అమ్ముడు పోయాడని, అందుకే నీది ఏ పార్టీ అని అడిగానని చెప్పారు. మా బట్టలు విప్పుతామంటే ఊరుకోవాలా అని ప్రశ్నించారు. సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో లేకుంటే వార్డు మెంబర్‌గా కూడా గెలవడంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కరీంనగర్ సమీక్ష సమావేశంలో మంత్రుల ఆదేశాల మేరకు ఎమ్మెల్యేనైన తనను అంతా బెదిరించారని చెప్పారు. కరీంనగర్ ఆర్డీవో ఎవరో తనకు తెలియదని, ఆయన తనపై ఎలా కేసు పెడతారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గతంలో మంత్రి డీకే అరుణని తిట్టలేదా, జూపల్లి కృష్ణారావుని నోటికొచ్చినట్లు మాట్లాడితే ఆయనపై కేసు పెట్టారన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమారే తనపై దాడి చేశాడన్నారు. సమావేశంలో తనది కాంగ్రెస్ పార్టీ అని అధికారుల సమక్షంలో చెప్పిన సంజయ్ కుమార్‌ను డిస్ క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసు, ల్యాండ్ గ్రాబింగ్ కేసులు లేవని, పీడీ యాక్ట్ ఎలా పెట్టాలని చూస్తున్నారని ప్రశ్నించారు. ఒకవేళ పెట్టాలనుకుంటూ రేవంత్ రెడ్డితో మొదలు పెట్టాలన్నారు.13 నెలల్లో అక్రమ అరెస్టులు తప్ప రేవంత్ రెడ్డి రాష్ట్రంలో చేసిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఒక్క హామీ నెరవేర్చకుండా 13 నెలలుగా రేవంత్ సర్కార్ కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. అవినీతే లేని ఫార్ములా–ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని చెప్పారు. కాంగ్రెస్ చిల్లర చేష్టలతో బీఆర్ఎస్ నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. కేటీఆర్, హరీశ్‌రావులపై మాట్లాడే స్థాయి మేడిపల్లి సత్యంకు లేదని విమర్శించారు.

# ఆ నాలుగు మండలాలకు మహర్దశ

హైదరాబాద్: హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెట్టాయి. మరికొన్ని సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నాయి. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సిటీలు గణనీయమైన అభివృద్ధిని సాధించాయి. నగర విస్తరణలో భాగంగా రేవంత్ సర్కార్ ఫోర్త్ సిటీ పేరుతో ఫ్యూచర్ సిటీని ప్లాన్ చేస్తోంది. అందుకు సంబంధించిన కార్యచరణ ప్రారంభించింది. రాష్ట్రంలో కొత్తగా ఐటీ సంస్థలు, పరిశ్రమలను స్థాపించేందుకు సర్కార్ శరవేగంగా ప్రణాళికలను రెడీ చేస్తోంది. ఫోర్త్ సిటీ చుట్టూ వీటిని ఏర్పాటు చేసేందుకు వీలుగా ప్రభుత్వ, పట్టా భూముల వివరాలను సేకరించేందుకు ఇప్పటికే రెవెన్యూ అధికారుల కసరత్తు చేస్తున్నారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ఆరు మండలాల్లో ఈ పరిశ్రమలు స్థాపించనున్నారు. ఔటర్‌కు సమీపంలోని కొన్ని, ఎయిర్‌పోర్టుకు దగ్గరగా మరికొన్ని ప్రాంతాలను ఇప్పటికే అధికారులు పరిశీలించారు. ఆరు మండలాల్లో కొన్ని గ్రామాలను సూత్రప్రాయంగా ఎంపిక చేశారు. గత ప్రభుత్వం పరిశ్రమలకు స్థలాలిచ్చి ఇప్పటికీ కార్యకలాపాలు కొనసాగించకపోతే వాటిని వెనక్కితీసుకునేందుకు అవసరమైన విధివిధానాలను రూపొందించాలని రెవెన్యూ అధికారులు నిర్ణయిం చారు. ఫోర్త్ సిటీకి పదిహేను కిలోమీటర్ల విస్తీర్ణంలో కొత్తగా పరిశ్రమలు, టెక్స్‌టైల్ హబ్‌లను ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమీపంలో ఫాక్స్‌కాన్ సంస్థ ఆపిల్ ఫోన్ విడిభాగాల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. అలాగే షాబాద్ మండలంలో ఎలక్ట్రిక్ ఈవీ బస్సుల తయారీ, టెక్స్‌టైల్స్ పరిశ్రమలు ఇప్పటికే తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. కొత్తగా ఆయా ప్రాంతాల్లో ఐటీ, పరిశ్రమల హబ్‌లతో పాటు ఎడ్యుకేషన్ ఇనిస్ట్యూషన్స్, గేమింగ్ జోన్స్, రెస్టారెంట్లను ప్రారంభిస్తే రానున్న నాలుగైదేళ్లలో అక్కడ కూడా అభివృద్ధి వేగవంతమవుతుందని అధికారులు భావిస్తున్నారు.చేవెళ్ల, ఇబ్రహీంపట్నం, మేడ్చల్, ఘట్‌కేసర్, శేరిలింగంపల్లి, మహేశ్వరం మండలాల పరిధుల్లో ప్రభుత్వ స్థలాల వివరాలను అధికారులు ఇప్పటికే సేకరించారు. ఒక్కో ప్రాంతంలో కనీసం 1000 ఎకరాలు సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు. సెజ్ తరహాలో ఒకేచోట 200, 300 ఎకరాలు సేకరించాలని భావిస్తున్నారు.

పరిశ్రమలు, ఐటీ సంస్థలకు సమీపంలో ప్రభుత్వ స్థలాలను అభివృద్ధి చేస్తే అక్కడ ఉద్యోగులు, కార్మికులు నివాసముండేం దుకు వీలుంటుందని అధికారులు భావిస్తున్నారు. ఐటీ సంస్థలు, పరిశ్రమల స్థాపన కోసం ప్రభుత్వం కేటాయించే భూములు అన్ని అవసరాలకు అనుకూలంగా ఉండేలా అధికారులు చూస్తున్నారు. కాగా, పైన చెప్పిన ఆరు మండలాల్లో ఐటీ సంస్థలు, పరిశ్రమలు వస్తే వాటికి మహర్దశ పట్టనుంది. ఊహించనంతగా అభివృద్ధి జరుగుతుంది.

# కాళేశ్వరం విచారణ.. రాజకీయ పార్టీలకు అస్త్రం

హైదరాబాద్: తెలంగాణ గట్టు మీద కాక రేపుతోంది కాళేశ్వరం ప్రాజెక్టు. ఫినిషింగ్ టచ్‌లో భాగంగా.. రేపోమాపో కొందరు పెద్దలను విచారణకు పిలుస్తారని అంటున్నారు. ఇంతకీ కమిషన్ ఫైనల్ టార్గెట్ ఎవరు..? కమిషన్ విచారించబోయేది ఎవరెవరిని.?ఏడేళ్లుగా అదే హాట్ టాపిక్. ఆ ప్రాజెక్టుకు పునాది నుంచి..కుంగిపోయిందన్న ప్రచారం వరకు..తెలంగాణ పాలిటిక్స్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు రాజకీయ పార్టీలకు అస్త్రంగా మారింది. అటు బీజేపీ, కాంగ్రెస్..బీఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తుంటే..కాళేశ్వరంతో తెలంగాణ పచ్చని మాగానికిగా మారిందని గులాబీ పార్టీ చెప్పుకుంటూ వస్తోంది. ఈనేపథ్యంలో విమర్శలు, ప్రతి విమర్శలతో డైలీ ఎపిసోడ్ కంటిన్యూ అవుతూనే ఉంది.అందులో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై విచారణకు ఆదేశించింది రేవంత్ సర్కార్. జస్టిస్ పినాకిని చంద్రఘోష్ ఆధ్వర్యంలో గతేడాది మార్చి 14న విచారణ కమిషన్ ఏర్పాటు చేసింది. రెండున్నర నెలల్లో అంటే జూన్ 30లోపు విచారణ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ అనేక అంశాలు ముడిపడి ఉండటంతో సకాలంలో విచారణ పూర్తి కాలేదు.ఇలా ఇప్పటి వరకు నాలుగు సార్లు విచారణ కమిషన్ గడువును పొడిగించారు. ఇప్పటివరకు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగస్వామ్యం ఉన్న ఇంజనీర్లు, మాజీ ఇంజనీర్లతో పాటు ఈఎన్సీలను విచారించింది కమిషన్. పబ్లిక్ హియరింగ్‌లో భాగంగా టీజేఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరాం, వెదిరె శ్రీరాం వంటి వారి నుంచి కూడా సమాచారం తీసుకుంది. ఈ మధ్య కాలంలో ఐఏఎస్‌లు స్మితా సబర్వాల్, రామకృష్ణారావు, మాజీ సీఎస్ సోమేశ్ కుమార్, ఎస్కే జోషిని కూడా వివరాలు అడిగి తెలుసుకుంది జస్టిస్ చంద్రఘోష్ కమిషన్. ఇక ఫినిషింగ్ టచ్ ఇవ్వాలని చూస్తోంది.కాళేశ్వరం విచారణలో భాగంగా వివిధ దశల్లో భాగంగా సమగ్ర సమాచారాన్ని కమిషన్ సేకరించింది. ప్రజాకోర్టుల ద్వారా విచారణ చేయడంతో పాటు అఫిడవిట్ల నుంచి సమాచారం సేకరించింది కమిషన్. ఇక పొలిటికల్ లీడర్లపై ఫోకస్ చేయాలని చూస్తోంది. ఇప్పటివరకు అధికారుల ఇచ్చిన సమగ్ర సమాచారాన్ని పూర్తిస్థాయిలో స్టడీ చేసి.. నెక్స్ట్ స్టెప్‌లో భాగంగా పొలిటికల్ లీడర్లను విచారణ చేయాలని చూస్తోంది. కమిషన్ విచారణ గడువును ఇప్పటికే నాలుగు సార్లు పొడిగించిన నేపథ్యంలో.. ఇక ఫైనల్ వచ్చే నెల 28 లోపు విచారణను పూర్తి చేసి ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వాలని భావిస్తోంది. అందుకే రేపోమాపో విచారణ కమిషన్ తన ప్రక్రియను మరింత స్పీడప్ చేయనుంది.ఈ నెల 19న జస్టిస్ పినాకిని చంద్రఘోష్ హైదరాబాద్ వస్తున్నారు. ఈ నెల 21 నుంచి క్రాస్ ఎగ్జామినేషన్‌ను ప్రారంభించనున్నారు. ఈ దఫా ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు నిర్మాణ సంస్థల ప్రతినిధులను కమిషన్ విచారించనుంది. ఆ తర్వాత ఫినిషింగ్ టచ్‌లో భాగంగా..కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక శాఖ మంత్రిగా, నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేసిన నేతలను విచారణకు పిలుస్తారని అంటున్నారు.

ఈ నేపథ్యంలో గతంలో ఆర్థిక శాఖమంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్, ఇరిగేషన్ మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావుతో పాటు, మాజీ సీఎం కేసీఆర్‌ను కూడా విచారించాలని జస్టిస్ పినాకిని చంద్రఘోష్ కమిషన్ భావిస్తోందట.మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఇరిగేషన్ మినిస్టర్ హరీశ్‌రావుకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉంది. ఈ ముగ్గురిని విచారణ చేస్తేనే క్లారిటీ వస్తుందని కమిషన్ భావిస్తోందట. కమిషన్‌కు తమ వివరణ ఇచ్చిన ఇంజనీర్లు, స్మితాసబర్వాల్ వంటి ఐఏఎస్‌లు కూడా ఈ వ్యవహారం అంతా మంత్రులు, సీఎం స్థాయిలో జరిగిందని చెప్పారట. వారు చెప్పిన వివరాలను ముందుపెట్టి ఈ ముగ్గురు నేతల నుంచి సమాచారాన్ని సేకరించాలని కమిషన్ ఆలోచిస్తుందట.ఈ ప్రక్రియను కూడా వచ్చే నెలాఖరులోపు పూర్తి చేసి డిటేయిల్డ్ రిపోర్టును ప్రభుత్వానికి ఇవ్వాలని పినాకిని చంద్రఘోష్ కమిషన్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎవరెవరికి నోటీసులు రాబోతున్నాయి.? ఒకవేళ కమిషన్ పిలిస్తే కేసీఆర్, హరీశ్ రావు విచారణకు వెళ్తారా అన్నది చర్చనీయాంశంగా మారింది.

# జిల్లాలో ప్రజల అవసరాలకు ఉచిత ఇసుక రవాణా

- రిజిస్టర్ ట్రాక్టర్లలో మాత్రమే సరఫరా చేయాలి
- జిల్లాలోని 6 ఇసుక రీచ్ ల నుంచి అనుమతి
- నిర్దేశిత ధరకు మించి విక్రయిస్తే ట్రాక్టర్ సీజ్
- ఉదయం 8 నుంచి, సాయంత్రం 5 వరకు ఇసుకకు అనుమతి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి ప్రతినిధి: సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకొని వెళ్లవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఇటీవల జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి సాండ్ కమిటి సమావేశం నిర్వహించి నూతన ఇసుక పాలసీ ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ× జనవరి 16 నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో వినియోగించుకునేందుకు జిల్లా ప్రజలు సుల్తానాబాద్ లోని నీరుకుల్ల, గట్టెపల్లి, ముత్తారం లోని ముత్తారం, అడవి శ్రీ రాంపూర్, మంథని లోని విలోచవరం, అంతర్గాం లోని గోలివాడ ఇసుక రీచ్ లలో ఎక్కడి నుంచైనా ట్రాక్టర్లలో ఇసుక తీసుకోవచ్చని అన్నారు. ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా తీసుకునే ఇసుక సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఈ ఇసుకను మన జిల్లా పరిధిలో మాత్రమే వాడాలని, ఎక్కడా ఇసుక డంప్ లు సృష్టించడానికి వీలు లేదని, ఇసుక డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించాలని, సాయంత్రం 5 తరువాత ఇసుక తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి మొదటి సారి 25 వేల జరిమానా, రెండవ సారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఇసుక తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని , వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని 6 ఇసుక రీచ్ లకు సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి, ప్రతి రోజు తరలించే ఇసుక వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి వారం ఇసుక తరలింపు వివరాలను కలెక్టర్ కు సంబంధిత తహసిల్దార్లు నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలోని ఇసుక రీచ్ ల నుంచి తీసుకునే ఇసుక ప్రజలకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధర మించకుండా విక్రయించాలని అన్నారు. ట్రాక్టర్ ఇసుక పెద్దపల్లి పట్టణ ప్రాంతంలో 1400, సుల్తానాబాద్ లో 1000, జూలపల్లిలో 1700, ఓదెల లో 1150, శ్రీరాంపూర్ లో 1100, పాలకుర్తి లో 2500, అంతర్గాం లో 1000, రామగుండంలో 2600, మంథని లో 1500, ధర్మారంలో 2300, కమాన్ పూర్ 2200, రామగిరి లో 2200 మాత్రమే విక్రయించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధర కంటే అధికాంగా విక్రయిస్తే 08728 223318, 08728 223310 ఫోన్ నెంబర్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఫిర్యాదు నమోదు చేస్తే సంబంధిత ట్రాక్టర్ల సీజ్ చేయడం జరుగుతుందని, మొదటి సారి 25 వేలు, రెండవ సారి 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 6 ఇసుక రీచ్ ల నుంచి పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లు మాత్రమే ఇసుక తీసుకొని వెళ్లాలని, లారీలు, టిప్పర్లు వంటి పెద్ద వాహనాలు, ఇతర జిల్లాల ట్రాక్టర్లు వినియోగించేందుకు వీలు లేదని అన్నారు.

# కొత్త పథకాలపై ఫీల్డ్ సర్వే...

నిజామాబాద్: తెలంగాణ ప్రభుత్వం మరో నాలుగు కొత్త పథకాలు ప్రారంభించేందుకు సిద్ధమైంది. జనవరి 26 నుంచి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను తీసుకురానున్నారు. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్ధిదారుల జాబితా తయారీకి ప్రభుత్వం నేటి నుంచి ఫీల్డ్ సర్వే చేపట్టనుంది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ఈ నెల 21నుంచి 24 వరకు గ్రామసభలు, డేటా ఎంట్రీ చేయనున్నారుఈ డేటా ఆధారంగా 25న తుది జాబితాకు మంత్రులు ఆమోదం తెలపనున్నారు. అనంతరం రిపబ్లిక్ డే జనవరి 26న పథకాలను సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు అధికారులు కీలక సూచనలు ఇచ్చారు. వెరిఫికేషన్‌లో భాగంగా అధికారులు ఇండ్లకు సర్వే కోసం వస్తారని.. గ్రామ ప్రజలు అందుబాటులో ఉండాలని సూచిస్తున్నారు. గ్రామ కార్యదర్శి ద్వారా ప్రజలకు ఇప్పటికే సమాచారం తెలియజేశారు. నేటి నుంచి ఈనెల 20 వరకు వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు.రైతు భరోసా పథకం కింద రైతులకు పంట పెట్టుబడి సాయం అందించనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఎకరాకు రూ.10 వేలు జమ చేయగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ. 12 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. అందుకు సంబంధించిన కసరత్తు, విధివిధానాల రూపకల్పన జరుగుతోంది. సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట పెట్టుబడి సాయం అందిస్తామని సీఎం రేవంత్ ఇప్పటికే ప్రకటించారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రాష్ట్రంలో భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఆర్థిక సాయం అందించనున్నారు. ఒక్క కుటుంబానికి ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం చేయనుండగా.. ఉపాధి హామీ పథకంలో చేసిన పని ఆధారంగా అర్హులను గుర్తించేందుకు కసరత్తు చేస్తున్నారు. జనవరి 26న తొలి విడతగా రైతు కూలీల అకౌంట్లలో రూ.6 వేలు జమ చేయనున్నట్లు తెలిసింది.ఇక ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం చేయనున్నారు. మె?త్తం నాలుగు విడతల్లో రూ.5 లక్షల సాయం అందిచనునన్నారు. తొలి విడతలో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లను కేటాయించనున్నారు. తొలి దశలో నిరుపేదలకు అవకాశం ఇస్తామని సర్కార్ ప్రకటించింది. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయక చాలా ఏళ్లు గడుస్తున్న నేపథ్యంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. దాదాపు 30 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది.


# అరెస్ట్ చేస్తున్నారు... వదిలేస్తున్నారు...

## కేటీఆర్ కు సేమ్ ఫార్ములా

హైదరాబాద్: తెలంగాణ పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారో .. లేకపోతే వ్యూహం లేక వ్యవహరిస్తున్నారో బీఆర్ఎస్ నేతలకు అర్థం కావడం లేదు. కొన్ని కేసుల్లో బీఆర్ఎస్ నేతల్ని అరెస్టు చేస్తున్నారు.కానీ వారిని జైలుకు పంపడం లేదు. వారిపై బెయిలబుల్ సెక్షన్లు మాత్రమే పెడుతున్నారు. దాంతో రిమాండ్ కు పంపేందుకు జడ్జిలు తిరస్కరించి బెయిల్ ఇస్తున్నారు. ఇలా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డిని చాలా సార్లు అరెస్టు చేశారు.కానీ బెయిలబుల్ సెక్షన్లే పెట్టారు.అరెస్టు చేసిన అన్ని సార్లు బయటకు వచ్చారు. ఓ సారి ఎర్రోళ్ల శ్రీనివాస్ నూ అరెస్టు చేశారు ఆయనకు బెయిల్ ...రిమాండ్ కు వెళ్లకుండానే లభించింది. ఎర్రోళ్ల శ్రీనివాస్, పాడికౌశిక్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం పేరుతో కాస్త దూకుడుగా వ్యవహరిస్తున్నారు. పాడికౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్ లోనే హంగామా చేశారు. పోలీసు అధికారులతో దురుసుగా ప్రవర్తించారు. తర్వాత కరీంనగర్‌లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తోనూ అంత కంటే ఎక్కువగా ప్రవర్తించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ కూడా అలాగే చయడంతో అరెస్టు చేశారు. వీరెరిపైనా కఠినమైన సెక్షన్లు పెట్టలేదు. కానీ అరెస్టులు చేశారు. అలాంటి సెక్షన్లతో రిమాండ్‌కు పంపరని ఆ పోలీసులకు తెలియదా అంటే.. తెలియదని ఎలా అనుకోగలం. మరి ఎందుకు అలా చేస్తున్నారు ?. ఇదే సందేహం బీఆర్ఎస్ నేతలకూ వస్తోంది. తమను జైలుకు పంపాలంటే పెద్ద విషయం కాదు కానీ ఎందుకు ఇలా చేస్తున్నారని అనుకుంటున్నారు. పాడి కౌశిక్ రెడ్డి రాజకీయ వ్యవహారశైలి భిన్నంగా ఉంది. ఆయన నేరుగా ముఖ్యమంత్రిని ధూషిస్తున్నారు. ఇతర వ్యవహారాల్లో దాడులకు తెగబడినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇలా ఓ ముఖ్యంత్రిని దూషిస్తే..ఏదో ఓ కేసులో అరెస్టు చేయడం పెద్ద విషయం కాదు. అలా చేస్తారని తెలిసిక కూడా పాడి కౌశిక్ రెడ్డి దూకుడుగా ఉంటున్నారు. అంటే కాంగ్రెస్ ను రెచ్చగొడుతున్నారని అనుకోవచ్చు. బీఆర్ఎస్ నేతలు.. పాడికౌశిక్ రెడ్డి కలిసి..అరెస్టుల కోసం వ్యూహం పన్నినట్లుగా భావిస్తున్నారు.అందుకే అరెస్టులు చేస్తున్నారు కానీ జైలు వరకూ వెళ్లనీయడం లేదని.. ఆ తర్వాత జరిగే రాజకీయానికి అవకాశం లేకుండా చేస్తున్నారన్న వాదన వినిపిస్తోంది. ఇదే ప్లాన్ ను రేవంత్ ప్రభుత్వం కేటీఆర్ విషయంలోనూ పాటిస్తోంది. ఎన్నో రోజులుగా ఇదిగో కేటీఆర్ అరెస్టు..అదిగో కేటీఆర్ అంటున్నారు కానీ ఇప్పటి వరకూ అరెస్టు చేయలేదు. కేటీఆర్ ను అన్ని రకాల న్యాయపరమైన అవకాశాల్ని ఉపయోగిచుకునేలా చేశారు. చివరికి సుప్రీంకోర్టులోనూ ఆయనకు ఊరట లభించలేదు. ఎప్పుడు అరెస్టు చేస్తారోనని కేటీఆర్ కూడా వెయిటింగ్ చేస్తున్నారు.దానికి తగ్గట్లుగా రాజకీయం చేసేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేసుకుందని చెబుతున్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు కూడా రిలీఫ్ ఇవ్వకపోవడంతో ఆయనను అరెస్టు చేయడానికి ఎలాంటి ఆటంకాలు లేవు.కానీ ఎప్పుడు అరెస్టు చేస్తారన్నది సస్పెన్స్ గానే ఉంది. మొత్తంగా కాంగ్రెస్ సర్కార్ అరెస్టుల వల్ల పొలిటికల్ లాస్ లేకుండా... ఇతరులకు పొలిటికల్ గెయినింగ్ లేకుండా చూసేలా వ్యూహం పన్నుతోందని అనుకోవచ్చు.

# రహదారి నిర్వహణలో శ్రద్ధ పెరగాలి

**- డీజీ నర్సింహారావు**



హైదరాబాద్: రహదారి భద్రతలో ముఖ్యంగా నిర్వహణపై శ్రద్ధ పెరగాల్సిన అవసరముందని పట్నం సంస్థ ప్రధాన కార్యదర్శి డీ.జీ.నర్సింహారావు సూచించారు. న్యూస్ 18 మీడియా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో రహదారి భద్రతపై నిర్వహించిన ప్రత్యేక చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సింహారావు మాట్లాడుతూ వేలాది కిలోమీటర్ల మేర రోడ్లను వేస్తున్నప్పటికీ వాటి నిర్వహణ విషయంలో సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం కొనసాగుతున్నదని తెలిపారు. గత కొంత కాలంగా పట్టణీకరణ పెరిగిపోతున్నదనీ, ఆ మేరకు రోడ్ల పరిధి కూడా విస్తరిస్తున్నదని చెప్పారు. రోడ్లను వేసిన తర్వాత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, విద్యుత్, కేబుల్ తదితర పైపులైన్ల కోసమంటూ ఏదో ఒక కాంట్రాక్ట్‌కు అప్పగించి నిర్వహణ గాలికొదిలేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రోజువారీ తనకు ఎదురవుతున్న అనుభవాలను ఆయన వివరించారు. తవ్విన రోడ్లను తిరిగి వెంటనే పూడ్చడం లేదని చెప్పారు. రోడ్ల నిర్వహణ స్థిరంగా కొనసాగాలని తెలిపారు. అలా రోడ్ల నిర్వహణతో ప్రజల ఆరోగ్యం బాగుంటుందనీ, వారు అప్పులు పాలు కాకుండా ఉంటారని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో చాలా రోడ్లపై రెగ్యులర్‌గా వాహనాలను నడిపే డ్రైవర్లకు బ్యాక్ పెయిన్ సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్డు భద్రతపై యువతపై అవగాహన పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యావేత్త అర్చన, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నాగరాజు పాల్గొన్నారు.

